RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in




EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:95 MONDAY ,SEPTEMBER 14,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :95 సోమవారం, సెప్టెంబర్ 14, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI







## ఇకపై ప్రకటనలు ఫైళ్లలో కాదు, ఫలితాల్లో చూపించాలి'

### బ్రిక్స్ ముగింపు సమావేశంలో ప్రధాని మోదీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి** :దిల్లీ డిక్లరేషన్‌ను కాలపరిమితితో అమలు చేయాలని బ్రిక్స్ దేశాలకు మోదీ సూచన- బ్రిక్స్ ఇక కేవలం దేశాల కూటమి కాదని, పరిష్కారాల వ్యవస్థ అన్న ప్రధాని బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు రెండో రోజు ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ దేశాలు తీసుకున్న నిర్ణయాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో కనిపించే ఫలితాలుగా మారాలని స్పష్టం చేశారు. దిల్లీలో ఆమోదించిన డిక్లరేషన్, బ్రిక్స్ దేశాల ఉమ్మడి లక్ష్యాలకు స్పష్టమైన దిశ చూపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు ముగింపు సమావేశంలో ఆదివారం మధ్యాహ్నం మోదీ మరోసారి మాట్లాడారు. రెండు రోజుల పాటు జరిగిన చర్చలు బ్రిక్స్‌పై తమ నమ్మకాన్ని మరింత పెంచాయని అన్నారు. మిగతా2లో



## హైదరాబాద్‌లో మాజీ సీఎం రోశయ్య విగ్రహం ఏర్పాటు చేస్తాం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :** ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తామన్నారు. ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారన్న సీఎం రేవంత్ రెడ్డి పేదరికం ఉన్నా ఆర్యవైశ్యులు కడుపులో దాచుకుంటారని స్పష్టం చేసారు. ఆయన ఇవాళ హైదరాబాద్? ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నముఖ్యమంత్రి ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తానని, వారి సమస్యలు పరిష్కరిస్తానని మిగతా2లో

# హైకమాండ్ ఆశీస్సులు రేవంత్ రెడ్డికే

### ప్రజా సంక్షేమమే ధ్యేయంగా దూసుకెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై పెరుగుతున్న ఆదరణ..

### అడుగులు ప్రజా సంక్షేమం వైపు...

### హైకమాండ్ పూర్తి విశ్వాసం...

**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, సమర్థవంతమైన పాలన మరియు భవిష్యత్తు కార్యాచరణ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి పార్టీ హైకమాండ్ పూర్తి మద్దతు లభిస్తోందని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలు, ప్రజల నుంచి వస్తున్న స్పందన ఆయన స్థానాన్ని మరింత పదిలం చేస్తున్నాయి.

**అడుగులు ప్రజా సంక్షేమం వైపు...**

పాలనా పగ్గాలు చేపట్టిన నాటి నుంచి రేవంత్ రెడ్డి ప్రతి క్షణం ప్రజా సంక్షేమం, రాష్ట్ర పునర్నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఎన్నికల హామీల అమలుతో పాటు, అన్ని వర్గాల ప్రజలకు మిగతా2లో






## రేవంతన్న మాస్ లీడర్

### మంత్రి పదవి పోయిందని ఇంట్లో కూర్చోను కొండా సురేఖ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి** :వరంగల్‌లో కార్యకర్తల భేటీలో కొండా సురేఖ దంపతులు కీలక వ్యాఖ్యలు చేశారు. కొండా సురేఖను సారీ చెప్పమన్నారని, కానీ అందుకు ఆమె అంగీకరించలేదన్నారు. కాంగ్రెస్?లోనే ఉంటామని, రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయడమే తమ లక్ష్యమన్నారు. మంత్రివర్గం నుంచి బర్తరఫ్ తర్వాత, వరంగల్‌లో తొలిసారి కొండా సురేఖ, కొండా మురళి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మిగతా2లో

## హర్మూజ్ జలసంధిపై కొత్త మార్గాలు



- ఇరాన్, ఒమన్ కీలక ఒప్పందం!
- హర్మూజ్‌పై పెరిగిన ఫోకస్
- బ్రిక్స్ వేదికగా ఇరాన్ అధ్యక్షుడి కీలక వ్యాఖ్యలు
- పశ్చిమాసియాపై బ్రిక్స్ ఏకాభిప్రాయం
- పౌరుల రక్షణకు ప్రాధాన్యం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి** :హర్మూజ్‌లో కొత్త ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలపై ఇరాన్, ఒమన్ అవగాహన- సోమవారం గల్ఫ్ దేశాలకు వివరాలు వెల్లడించనున్న ఇరు దేశాలు- పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వేళ కీలక పరిణామం పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ, ప్రపంచ దేశాల చూపు మరోసారి హర్మూజ్ జలసంధిపై పడింది. ప్రపంచ చమురు, ఇంధన సరఫరాకు అత్యంత కీలకమైన ఆ మార్గంలో ఇరాన్, ఒమన్ కలిసి కీలక నిర్ణయం తీసుకున్నాయి. హర్మూజ్ జలసంధిలో కొత్త ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలను ఏర్పాటు చేసేందుకు ఇరు దేశాలు అంగీకరించినట్లు సమాచారం. ఈ మార్గాలకు సంబంధించిన మిగతా2లో

## బ్యాగు బ్రాండెడే - బియ్యమే రేషన్

### పక్కదారి పడుతున్న సన్నబియ్యం



### పేదల కోసం ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పక్కదారి పడుతున్నాయి..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

కొందరు అక్రమార్కులు అడ్డదారుల్లో బియ్యాన్ని సేకరించి వాటిని మిల్లుల్లో పాలిష్ చేయించి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. కొందరు ఇదే బియ్యాన్ని సీఎంఆర్‌కు తిరిగి అంటగడుతున్నారనే ఆరోపణలొస్తున్నాయి. ఆగస్టు నెలలో రేషన్? షాపుల్లో ఒకేసారి మూడు నెలల సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. దీంతో ఈ బియ్యం భారీ ఎత్తున పక్కదారి పట్టినట్లు తెలుస్తోంది. ఈ బియ్యాన్ని ప్రముఖ బ్రాండ్ల పేర్లతో కూడిన సంచుల్లో నింపి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. మిగతా2లో

సోమవారం
సెప్టెంబర్ 14 2026
కరీంనగర్

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# ఇకపై ప్రకటనలు ఫైళ్లలో కాదు, ఫలితాల్లో చూపించాలి'

దిల్లీ డిక్లరేషన్‌ను కాలపరిమితితో అమలు చేయాలని బ్రిక్స్ దేశాలకు మోదీ సూచన- బ్రిక్స్ ఇక కేవలం దేశాల కూటమి కాదని, పరిష్కారాల వ్యవస్థ అన్న ప్రధాని బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు రెండో రోజు ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ దేశాలు తీసుకున్న నిర్ణయాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో కనిపించే ఫలితాలుగా మారాలని స్పష్టం చేశారు. దిల్లీలో ఆమోదించిన డిక్లరేషన్, బ్రిక్స్ దేశాల ఉమ్మడి లక్ష్యాలకు స్పష్టమైన దిశ చూపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు ముగింపు సమావేశంలో ఆదివారం మధ్యాహ్నం మోదీ మరోసారి మాట్లాడారు. రెండు రోజుల పాటు జరిగిన చర్చలు బ్రిక్స్‌పై తమ నమ్మకాన్ని మరింత పెంచాయని అన్నారు. బ్రిక్స్ కేవలం కొన్ని దేశాలు కలిసి పనిచేసే వేదిక మాత్రమే కాదని, ప్రపంచ సమస్యలకు పరిష్కారాలు వెతికే వ్యవస్థగా మారుతోందని పేర్కొన్నారు. ఫలితాలు కనిపించాలి! బ్రిక్స్ సదస్సులో తీసుకున్న నిర్ణయాలను ఇకపై కాలపరిమితితో అమలు చేయాల్సిన అవసరం ఉందని మోదీ స్పష్టం చేశారు. నిర్ణయాలు, ప్రకటనలు కేవలం ఫైళ్లలో ఉండిపోకూడదని, ప్రజలకు నేరుగా ఉపయోగపడేలా వాటిని అమలు చేయాలని అన్నారు. చివరి స్థాయిలోనూ ఫలితాలు కనిపించేలా కలిసి పనిచేయాలని బ్రిక్స్ దేశాలకు పిలుపునిచ్చారు. ప్రపంచం ఇప్పుడు బ్రిక్స్ నుంచి కేవలం ఆలోచనలు, హామీలను మాత్రమే ఆశించడం లేదని అన్నారు. స్పష్టమైన ఫలితాలను కోరుకుంటోందని, బ్రిక్స్ మూడో దశాబ్దంలోకి అడుగుపెడుతున్న సమయంలో ఈ అంచనాలను అందుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.

# హైదరాబాద్‌లో మాజీ సీఎం రోశయ్య విగ్రహం ఏర్పాటు చేస్తాం

ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తామన్నారు.ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారన్న సీఎం రేవంత్ రెడ్డి పేదరికం ఉన్నా ఆర్యవైశ్యులు కడుపులో దాచుకుంటారని స్పష్టం చేసారు. ఆయన ఇవాళ హైదరాబాద్? ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నముఖ్యమంత్రి ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తానని, వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్ ఉంటుందని రోశయ్య ఆనాడే సలహా ఇచ్చారు : ఆర్యవైశ్యులు ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రశంసించారు. ఆర్యవైశ్య సోదరులు పేదలకు ఉదారంగా అప్పు ఇస్తారని, తాను సుదీర్ఘ కాలం రాజకీయాల్లో రాణిస్తానని మాజీ సీఎం రోశయ్య గుర్తించారని పేర్కొన్నారు. అసెంబ్లీలో దూకుడుగా మాట్లాడుతుంటే ఆవేశం తగ్గించుకోవాలని చెప్పారని, ఆవేశానికి ఆలోచన తోడయితే భవిష్యత్ ఉంటుందని రోశయ్య సలహా ఇచ్చారని గుర్తు చేసుకున్నరు. రోశయ్య ఎవరినైనా విమర్శిస్తారు కానీ దూషించరని కొనియాడారు. రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఉండాలని నిర్ణయించామని, హైదరాబాద్‌తోనే తన అనుబంధం ముడిపడి ఉందని రోశయ్య చెప్పేవారని సీఎం వెల్లడించారు. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం : ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో గల్లాపెట్టె వ్యవహారం ఆర్యవైశ్యులకే ఇచ్చామని అన్నారు. ఆర్థికలావాదేవీల్లో సలహాల కోసం ఆర్యవైశ్యులనే అడుగుతారని, సీఎంలు ఎంతమంది మారినా ఆర్థికమంత్రిగా రోశయ్యనే ఉన్నారని, రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్ వచ్చిందని కొనియాడారు. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలమని సూచించారు. ఆర్యవైశ్యుల బిడ్డ గాంధీ అంటే ప్రపంచంలో తెలియనివారు లేరని, ఆంధ్ర రాష్ట్ర కోసం ప్రాణత్యాగం పొట్టి శ్రీరాములు ఆర్యవైశ్యుడేనని గుర్తు చేశారు. ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారు. కాంగ్రెస్ హయాంలో గల్లాపెట్టె వ్యవహారం ఆర్యవైశ్యులకే ఇచ్చాం. ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తా. ఆర్యవైశ్యుల సమస్యలు నేను పరిష్కరిస్తాను. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం. ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారు. పేదరికం ఉన్నా ఆర్యవైశ్యులు కడుపులో దాచుకుంటారు. ఆర్యవైశ్యులు ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుస్తున్నారు రేవంత్ రెడ్డి, సీఎం

# రేవంతన్న మాస్ లీడర్ మంత్రి పదవి పోయిందని ఇంట్లో కూర్చోను కొండా సురేఖ..

మంత్రివర్గం నుంచి బర్తరఫ్ తర్వాత, వరంగల్‌లో తొలిసారి కొండా సురేఖ, కొండా మురళి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి లాంటి మాస్ లీడర్ కాంగ్రెస్‌కు అవసరమని చెప్పిన మట్నదటి వ్యక్తిని తానేనని కొండా సురేఖ తెలిపారు. రేవంత్‌రెడ్డి రైతుల కోసం పాదయాత్ర చేశారని, అదృష్టవశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని, తనకు మంత్రి పదవి వచ్చిందన్నారు. ఎలాంటి తప్పులు చేయకుండా మంత్రి బాధ్యతలు నిర్వర్తించానన్నారు.

**అల్లర్లు చేద్దామంటే వద్దన్నాను**

మంత్రి పదవి నుంచి తొలగించినందుకు బాధ లేదని, కానీ అకారణంగా పదవి నుంచి తొలగించారని బాధ ఉందని కొండా సురేఖ అన్నారు. మంత్రి పదవి నుంచి తొలగించిన అనంతరం అల్లర్లు చేయాలని కొందరు ఫోన్ చేశారని కొండా సురేఖ వెల్లడించారు. కానీ తాను వారిని వారించానని వివరించారు. అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని కార్యకర్తలకు చెప్పానని, అండగా ఉన్నందుకు వారికి ధన్యవాదాలని చెప్పారు. మంత్రి పదవి పోయిందని ఇంట్లో కూర్చోబోంపదవులు ఇవాళ ఉంటాయి, రేపు పోతాయన్న సురేఖ, ప్రజల్లో చిరస్థాయిగా ఉండటమే తమ లక్ష్యమన్నారు. ప్రస్తుతం అవకాశవాద రాజకీయాలు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాము నమ్మిన రాజశేఖర్‌రెడ్డి కోసం గతంలో మంత్రి పదవికి రాజీనామా చేశానని గుర్తు చేశారు. గతంలో కొంతమంది తమకు టికెట్ రాకుండా చేశారని, అప్పుడు కాంగ్రెస్‌లో టికెట్ రాకపోతే, కేసీఆర్ పిలిచి వరంగల్ ఈస్ట్ టికెట్ ఇచ్చారని తెలిపారు. అప్పట్లో కేసీఆర్ తమకు అవకాశం ఇచ్చినందుకు నాడు మంత్రిగా ఉన్న వ్యక్తిని ఓడించామన్నారు. మంత్రి పదవి పోయిందని ఇంట్లో కూర్చోబోమని, ప్రజల్లోనే ఉంటామని, మున్సిపల్ ఎన్నికల్లో అన్నీ సీట్లు గెలుస్తామని సురేఖ స్పష్టం చేశారు.

**కాంగ్రెస్‌లోనే ఉంటాం**

అంతకు ముందు మాట్లాడిన కొండా మురళి తాము కాంగ్రెస్‌లోనే కొనసాగుతామన్నారు. ఇటీవల ఘటనపై సురేఖను సారీ చెప్పమన్నారని, పదవి ఉంటే ఉండనీ, పోతే పోనీ అని సారీ చెప్పలేదన్నారు. కృతజ్ఞత తమ రక్తంలో, కుటుంబంలో ఉందన్నారు. రాహుల్‌గాంధీని ప్రధాని మంత్రిని చేయడమే తమ లక్ష్యమన్నారు.

# హర్మ్యూజ్ జలసంధిపై కొత్త మార్గాలు

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ, ప్రపంచ దేశాల చూపు మరోసారి హర్మ్యూజ్ జలసంధిపై పడింది. ప్రపంచ చమురు, ఇంధన సరఫరాకు అత్యంత కీలకమైన ఆ మార్గంలో ఇరాన్, ఒమన్ కలిసి కీలక నిర్ణయం తీసుకున్నాయి. హర్మ్యూజ్ జలసంధిలో కొత్త ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలను ఏర్పాటు చేసేందుకు ఇరు దేశాలు అంగీకరించినట్లు సమాచారం. ఈ మార్గాలకు సంబంధించిన వివరాలను గల్ఫ్ దేశాలకు కూడా వివరించేందుకు సిద్ధమవుతున్నాయి. చైనా ప్రభుత్వ వార్తా సంస్థ జిన్హువా వెల్లడించిన వివరాల ప్రకారం, కొత్త మార్గాలపై ఇరాన్, ఒమన్ మధ్య చర్చలు జరిగాయి. ఆ చర్చల్లో మార్గాల విషయంలో ఒక అవగాహనకు వచ్చాయి. సోమవారం ఒమన్ రాజధాని మస్కట్‌లో జరగనున్న ప్రాంతీయ సమావేశంలో గల్ఫ్ దేశాలకు ఈ వివరాలను వెల్లడించనున్నట్లు ఇరాన్ అధికారులు తెలిపారు.

**హర్మ్యూజ్‌పై పెరిగిన ఫోకస్**

ఇరాన్, ఒమన్ మధ్య తాజా అవగాహనకు పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రాధాన్యం ఏర్పడింది. హర్మ్యూజ్ జలసంధి ప్రపంచ ఇంధన రవాణాలో అత్యంత కీలకమైన మార్గాల్లో ఒకటి. ఈ ప్రాంతంలో ఎలాంటి అంతరాయం ఏర్పడినా అంతర్జాతీయ వాణిజ్యం, ఇంధన సరఫరాపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. అందుకే హర్మ్యూజ్ జలసంధిలో రాకపోకలు సాఫీగా కొనసాగడం ఇప్పుడు ప్రాంతీయ దేశాలతో పాటు ప్రపంచ దేశాలకు కూడా ముఖ్యమైన అంశంగా మారింది. ఈ నేపథ్యంలో కొత్త ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలపై ఇరాన్, ఒమన్ తీసుకున్న నిర్ణయం ఆసక్తిని రేపుతోంది.

**బ్రిక్స్ వేదికగా ఇరాన్ అధ్యక్షుడి కీలక వ్యాఖ్యలు**

ఇదే సమయంలో దిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ సదస్సు వేదికగా ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ వేదికగా ఇచ్చిన ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన బ్రిక్స్ లక్ష్యాలను వివరించారు. అమెరికా విధిస్తున్న ఏకపక్ష ఆంక్షలకు ప్రత్యామ్నాయంగా బ్రిక్స్ దేశాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పెజెష్కియాన్ అన్నారు. ఒక దేశం తనకు నచ్చిన దేశంపై ఆంక్షలు విధించే పరిస్థితిని మార్చడమే బ్రిక్స్ ఉద్దేశాల్లో ఒకటని చెప్పారు. ఆంక్షలతో సంబంధం లేకుండా బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్యం, సహకారం



కొనసాగేలా కొత్త మార్గాలను అభివృద్ధి చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఏకపక్ష విధానాలకు వ్యతిరేకంగా సభ్య దేశాలు ఒకరికొకరు మద్దతుగా నిలవాలని అన్నారు.

**పశ్చిమాసియాపై బ్రిక్స్ ఏకాభిప్రాయం**

మరోవైపు పశ్చిమాసియాలో పరిస్థితిపై బ్రిక్స్ దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదిరిందని భారత విదేశాంగ శాఖ ఆర్థిక సంబంధాల కార్యదర్శి సుధాకర్ దలేలా తెలిపారు. దిల్లీలో బ్రిక్స్ సదస్సు ముగిసిన తర్వాత నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయం వెల్లడించారు. పశ్చిమాసియాలో సమస్యలకు చర్చలు, దౌత్య మార్గాలే పరిష్కారమని బ్రిక్స్ దేశాలు భావిస్తున్నాయని చెప్పారు. భిన్నమైన అభివృద్ధి నమూనాలు, ఆర్థిక వ్యవస్థలు ఉన్న దేశాలు బ్రిక్స్‌లో సభ్యులుగా ఉన్నందు, ప్రతి దేశం తన అభిప్రాయాన్ని స్వేచ్ఛగా చెప్పేందుకు భారత్ వేదిక కల్పించిందని తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఏకాభిప్రాయానికి వచ్చినట్లు దలేలా చెప్పారు. శాశ్వత శాంతి, భద్రత, స్థిరత్వం కోసం చర్చలు, దౌత్యమే ప్రధాన మార్గాలని స్పష్టం చేశారు.

**పౌరుల రక్షణకు ప్రాధాన్యం**

18వ బ్రిక్స్ సదస్సులో దిల్లీ డిక్లరేషన్ 2026ను సభ్య దేశాల నేతలు ఏకగ్రీవంగా ఆమోదించారు. పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలపై ఇందులో తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పరిస్థితిని మరింత దిగజార్చే చర్యలకు దూరంగా ఉండాలని, గరిష్ఠ సంయమనం పాటించాలని పిలుపునిచ్చారు. అలాగే పౌరులు, పౌర మౌలిక వసతులను రక్షించాలని బ్రిక్స్ దేశాలు స్పష్టం చేశాయి. దేశాల సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలని కోరాయి. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ప్రపంచ వాణిజ్యం, సరఫరా వ్యవస్థలు, ఇంధన రవాణా సజావుగా కొనసాగాలని పేర్కొన్నాయి. ప్రశాంతమైన అణు కేంద్రాలపై దాడుల విషయంలోనూ బ్రిక్స్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ పర్యవేక్షణలో ఉన్న అణు సౌకర్యాల భద్రతకు ఎలాంటి పరిస్థితుల్లోనూ విఘాతం కలగకూడదని స్పష్టం చేసింది.

'9/11 దాడులకు ముందు లాడెన్ టార్గెట్ భారత్'– **CIA** ఇంటెలిజెన్స్ నివేదికలో వెల్లడి'ఇంటర్నెట్ వ్యవస్థ మొత్తం ఏఐ గుప్పిట్లోకి వెళ్లే ప్రమాదం'– ఆంత్రోపిక్ **CEO** వార్నింగ్?

# హైకమాండ్ ఆశీస్సులు రేవంత్ రెడ్డి కె..!

పాలనా పగ్గాలు చేపట్టిన నాటి నుంచి రేవంత్ రెడ్డి ప్రతి క్షణం ప్రజా సంక్షేమం, రాష్ట్ర పునర్నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఎన్నికల హామీల అమలుతో పాటు, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ, ప్రతి పథకం అట్టడుగు స్థాయి వరకు చేరేలా సీఎం స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

**హైకమాండ్ పూర్తి విశ్వాసం...**

పార్టీ అధిష్టానం కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరు పట్ల సంతృప్తిగా ఉందని, ఆయన నాయకత్వంలోనే రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకెళ్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ, అందరినీ కలుపుకెళ్తున్న ఆయన శైలికి హైకమాండ్ నుంచి సంపూర్ణ ఆశీస్సులు లభిస్తున్నాయి. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ విజయాలకు రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వ్యూహాత్మక అడుగులు అభినందనీయం.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ఈ అవిశ్రాంత కృషికి అన్ని వర్గాల నుంచి ప్రశంసల జల్లు కురుస్తోంది. హైకమాండ్ అండదండలతో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షిస్తున్నాయి.

# బ్యాగు బ్రాండెడే - బియ్యమే రేషన్

ఆగస్టు నెలలో రేషన్ షాపుల్లో ఒకేసారి మూడు నెలల సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. దీంతో ఈ బియ్యం భారీ ఎత్తున పక్కదారి పట్టినట్లు తెలుస్తోంది. ఈ బియ్యాన్ని ప్రముఖ బ్రాండ్ల పేర్లతో కూడిన సంచుల్లో నింపి అధిక ధరలకు విక్రయిస్తున్నారు.

**రూ.2 లక్షల విలువ చేసే బియ్యం స్వాధీనం**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలో రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి కమర్షియల్ రైస్ బ్రాండ్ల బస్తాల్లోకి రీప్యాకింగ్ చేసి బ్రాండెడ్ పేరుతో అధిక ధరకు విక్రయిస్తున్న ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. దాదాపు రూ. 2 లక్షల విలువ చేసే 56 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. హసన్‌పర్తి మండలంలోని మధుతండా పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన 152 బస్తాల రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వీటి విలువ దాదాపుగా రూ. 2.70 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**ప్రముఖ బ్రాండ్ల పేరిట విక్రయాలు**

కిలో బియ్యాన్ని రూ. 10–15కు కొనుగోలు చేసి సింగిల్ పాలిష్ చేస్తున్నారు. ఆపై జైశ్రీరాం వంటి ప్రముఖ బ్రాండ్‌ల సంచుల్లో ప్యాకింగ్ చేస్తున్నారు. ఈ బియ్యాన్ని కిలో రూ. 60–70 చొప్పున మార్కెట్?లో అమ్ముతున్నారు.

**పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్కడ?**

రేషన్? బియ్యం అనేక రకాల అక్రమ మార్గాల్లో తరలిపోతున్నప్పటికీ జిల్లా స్థాయి పౌర సరఫరాల శాఖలో పని చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రీసైక్లింగ్ చేయడం వంటి వ్యవహారాలపై క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాల్సిన అధికారులు వాటిపై దృష్టి సారించడం లేదన్న ఆరోపణలున్నాయి. టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులతో వెలుగు చూస్తున్న అక్రమాల నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం పనితీరుపై ఉన్నతాధికారులు సమీక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రేషన్ ద్వారా పంపిణీ ప్రభుత్వం మిల్లర్ల నుంచి సన్నధాన్యాన్ని (రా రైస్) తీసుకుని పేద ప్రజలకు రేషన్ కింద పంపిణీ చేస్తోంది. అర్హులైన ప్రతి రేషన్ కార్డుదారునికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తోంది. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని ప్రజలు తినకుండా పక్కదారి పట్టిస్తున్నారనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ సన్నబియ్యం దందాను రైస్ మిల్లర్లు గుట్టుచప్పుడు కాకుండా చేస్తున్న ఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి. ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని రైస్ మిల్లర్లు ఈ సన్నధాన్యంలో అక్రమాలకు తెరలేపారు. ప్రభుత్వం దగ్గర నాణ్యమైన ధాన్యాన్ని తీసుకుని బియ్యంగా మార్చి ప్రైవేటు వ్యక్తులకు, కార్పొరేట్ కంపెనీలకు, విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. వాటిని అధిక ధరలు వస్తుండటంతో ఆ నగదును సొమ్ము చేసుకుంటున్నారు.

**ఫోర్టిఫైడ్ బియ్యం అంటే?**

ఫోర్టిఫైడ్ రైస్ అనేవి ప్రత్యేకంగా తయారు చేస్తారు. ముఖ్యంగా పోషకాహార లోపాన్ని భర్తీ చేసేందుకు ఉద్దేశించినవి. వీటిని ప్రత్యేక పద్ధతిలో తయారు చేస్తారు. ముందుగా సాధారణ బియ్యం, నూకలు పిండిగా మారుస్తారు. ఇందులో ఐరన్, పోలిక్ యాసిడ్, విటమిన్ బీ12 వంటి పోషకాలను ఈ పిండిలో కలుపుతారు. ఆ తర్వాత ఇందులో తగినన్ని నీళ్లు కలిపి ముద్దగా చేస్తారు. అనంతరం యంత్రాల ద్వారా ఈ పిండిని మరలా బియ్యంగా మారుస్తారు. ఇలా తయారు చేసిన బియ్యాన్ని ఫోర్టిఫైడ్ రైస్‌గా వర్ణిస్తారు. 100 కేజీల సాధారణ బియ్యంలో ఒక కేజీ ఫోర్టిఫైడ్ రైస్‌ను మిక్స్ చేయడంతో అవి తినే వారికి పోషక విలువలు సమృద్ధిగా అందుతాయి.

రేషన్ షాపుల్లో డీలర్ల దందా బియ్యం కావాలా? డబ్బులు కావాలా?
తెలంగాణలో రూ.287 కోట్ల విలువైన సన్నధాన్యం గల్లంతు విజిలెన్స్ చర్యలతో మిల్లర్లలో గుబులు



# సెప్టెంబర్ 14 సోమవారం వినాయక చవితి గణపతి రూపాల విశిష్టత ఇదే.!

తెలంగాణ పత్రిక ప్రతినిధి సికింద్రాబాద్

జై బోలో గణేశ్? మహారాజ్?కు జై" అంటూ నినదించేందుకు యావత్? భారతావని సిద్ధమైంది. మరికొన్ని గంటల్లో బొజ్జ గణపయ్యలు కొలువుండేందుకు గల్లీ నుంచి దిల్లీ దాకా మండపాలు సిద్ధమయ్యాయి. ఇక పండగ రోజున చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ విఘ్నేశ్వరుడిని ప్రతిష్ఠించి భక్తి శ్రద్ధలతో పూజిస్తుంటారు. అయితే ముద్గల పురాణాన్ని అనుసరించి 32 రకాల గణపతి మూర్తులున్నారని.. ఇందులో 16 మూర్తులు చాలా మహిమాన్వితమైనవని జ్యోతిష్య నిపుణులు చెబుతున్నారు. ఈ షోడశ గణపతులను ఒక్కో కోరిక తీరటానికి విడివిడిగా ఆరాధిస్తుంటారని చెబుతున్నారు. మరి ఆ 16 గణపతి మూర్తులు ఎవరు? విశిష్టత ఏంటి? అనే వివరాలు ఈ స్టోరీలో చూద్దాం. బాల గణపతి: ఈ మూర్తికి నాలుగు చేతులుంటాయని, కుడివైపు చేతుల్లో అరటి, మామిడి పండ్లు.. ఎడమవైపు చేతుల్లో పనసతొన, చెరకుగడ ధరించి ఉంటాడంటున్నారు. బుద్ధి కుశలత, పిల్లలకు చదువుల కోసం ఈ గణపతిని ఆరాధిస్తారని వివరిస్తున్నారు. తరుణ గణపతి: ఈ వినాయకుడికి ఎనిమిది చేతులుంటాయని చెబుతున్నారు. కుడివైపు చేతుల్లో పాశం, వెలగపండు, దంతం, వరికంకి ఉంటాయని, ఎడమవైపు చేతుల్లో అంకుశం, నేరేడు, చెరకుగడ, ధరించి భక్తులకు అభయముద్రతో దర్శనమిస్తాడంటున్నారు. ధాన్యలాభం కోసం ఈ మూర్తిని ఆరాధిస్తారంటున్నారు. భక్త గణపతి: నాలుగు చేతులతో ఈ గణపతి ఉంటారంటున్నారు. కుడివైపు చేతుల్లో మామిడిపండు, అరటిపండు.. ఎడమవైపు చేతుల్లో కొబ్బరికాయ, పరమాన్నం గిన్నె ఉంటాయంటున్నారు. భక్త చింతన కోసం ఈ గణపతిని పూజిస్తారని పేర్కొంటున్నారు. సిద్ధి గణపతి: నాలుగు చేతులతో ఉండే ఈ గణనాథుడు.. సిద్ధి, బుద్ధులతో కలిసి ఉంటాడని వివరిస్తున్నారు. కుడి చేతుల్లో మామిడిపండు, గొడ్డలి.. ఎడమ చేతుల్లో పూలగుత్తి, చెరకుగడ ఉంటాయంటున్నారు. సర్వకార్య విజయాలను ఆశించి ఈ రూపాన్ని పూజిస్తారట. ఉచ్ఛిష్ట గణపతి: నాలుగు చేతులతో ఈ గణనాథుడు ఉంటాడని జ్యోతిష్య నిపుణులు చెబుతున్నారు. కుడి చేతుల్లో నల్ల కలువ, జపమాల, ఎడమవైపు చేతుల్లో వరికంకి, వీణ ఉంటాయంటున్నారు. కోరిన కోరికలు తీర్చే గణపతిగా ఈ స్వామికి పేరుందంటున్నారు. నృత్య గణపతి: ఆనంద తాండవ రూపంలో దర్శనమిస్తాడీ గణపతి. నాలుగు చేతులుంటాయంటున్నారు. కుడి చేతుల్లో పాశం, విరిగిన దంతం, ఎడమ చేతుల్లో అంకుశం, గొడ్డలి ధరించి భక్తులకు అభయమిస్తాడని వివరిస్తున్నారు. జీవితంలో సంతృప్తి, మనశ్శాంతులను సిద్ధింపజేసేందుకు ఈ గణపతిని పూజిస్తారని చెబుతున్నారు. మహా గణపతి: ఈ గణపతికి పది చేతులుంటాయంటున్నారు జ్యోతిష్యులు. కుడివైపు చేతుల్లో మొక్కజొన్న పొత్తు, చక్రం, పాశం, కలువ, విరిగిన దంతం ఉంటాయంటున్నారు. ఎడమవైపు చేతుల్లో పద్మం, గద, శంఖం, చెరకుగడ, చక్రాలను ధరించి ఉంటాడట. ఇక సకల శుభాలూ చేకూరాలని ఈ గణపతిని ఆరాధిస్తారంటున్నారు. ద్విజ గణపతి: మూడు తలలు, నాలుగు చేతులతో ఈ గణపతి దర్శనమిస్తాడని చెబుతున్నారు. కుడి చేతుల్లో అక్షమాల, దండం, ఎడమ చేతుల్లో పుస్తకం, కమండలం ధరించి ఉంటాడట. జ్ఞానసిద్ధి కోసం ఈ స్వామిని పూజిస్తారని వివరిస్తున్నారు. లక్ష్మీ గణపతి: ఈ విఘ్నేశ్వరుడు సిద్ధి, బుద్ధి, చిలుక, దానిమ్మ,



పాశం, ఖడ్గం, అంకుశం, కల్పలత, మాణిక్యపాత్రలను ధరించి, అభయహస్తంతో భక్తులకు దర్శనమిస్తాడని చెబుతున్నారు. ఐశ్వర్య ప్రాప్తికి కోసం ఈ గణపతిని పూజిస్తారని చెబుతున్నారు. విఘ్న గణపతి: పది చేతులతో ఈ వినాయకుడు దర్శనమిస్తాడంటున్నారు. కుడిచేతుల్లో చక్రం, దంతం, గొడ్డలి, బాణం, పాశం.. ఎడమ చేతుల్లో చెరకు, వరికంకి, శంఖం, పుష్పగుచ్ఛం, విల్లు ఉంటాయంటున్నారు. విఘ్నాలను నివారించమని ఈ గణపతిని అర్చిస్తారంటున్నారు. క్షిప్ర గణపతి: ఈ వినాయకుడికి నాలుగు చేతులుంటాయంటున్నారు. కుడివైపు చేతుల్లో దంతం, బంగారు కుండ, ఎడమవైపు చేతుల్లో కల్పవృక్ష తీగ, అంకుశం ధరించి ఉంటాడంటున్నారు. సంపదల కోసం ఈ గణపతిని ఆరాధిస్తారంటున్నారు. వీర గణపతి: ఈ విఘ్నేశ్వరుడికి పదహారు చేతులుంటాయంటున్నారు. కుడివైపు చేతుల్లో బాణం, బేతాళుడు, చక్రం, మంచంకోడు, గద, ఖడ్గం, శూలం, గొడ్డలి గుర్తుతో ఉండే జెండాలను, ఎడమవైపు చేతుల్లో శక్తి, విల్లు, పాము, ముద్గరం, అంకుశం, పాశం, కుంతం, దంతాలను ధరించి ఉంటారంటున్నారు. ఈ స్వామిని పూజిస్తే ధైర్యాన్ని ప్రసాదిస్తాడంటున్నారు. శక్తి గణపతి: అమ్మవారితో కలిపి ఈ రూపం ఉంటుందంటున్నారు. నాలుగు చేతులుంటాయని.. అంకుశం, విరిగిన దంతం, పాశం ఒక్కో చేతిలో ఉండగా, మరో చేత్తో అమ్మవారిని పట్టుకుని ఉంటాడంటున్నారు. ఆత్మస్థైర్యం కోసం ఈ మూర్తిని ఆరాధిస్తారని చెబుతున్నారు.

హేరంబ గణపతి: నాలుగు తలలతో సింహవాహనుడై ఉంటాడీ గణేశుడు. కుడి చేతుల్లో కత్తి, అక్షమాల, మోదకం, దంతం ఉంటాయంటున్నారు. ఎడమ చేతుల్లో అంకుశం, ముద్గరం, పాశం, గొడ్డలి ఉంటాయని వివరిస్తున్నారు. ప్రయాణాల్లో ఆపదలు నివారించమని ఈ స్వామిని పూజిస్తామని చెబుతున్నారు. విజయ గణపతి: నాలుగు చేతులతో దర్శనమిస్తాడీ గణనాథుడు. కుడి చేతుల్లో పాశం, విరిగిన దంతం.. ఎడమ చేతుల్లో అంకుశం, మామిడిపండు ఉంటాయంటున్నారు. సమస్త విజయ సాధన లక్ష్యంగా ఈ గణపతిని ఆరాధిస్తారంటున్నారు. ఊర్ధ్వ గణపతి: ఈ గణపతికి ఎనిమిది చేతులుంటాయంటున్నారు. కుడిచేతుల్లో వరికంకి, కలువ, బాణం, విరిగిన దంతం ధరించి ఉంటాడంటున్నారు. ఎడమ చేతుల్లో పద్మం, గద, విల్లు ఉంటాయంటున్నారు. ఈ రూపం అమ్మవారితో కలిపి ఉంటుందని.. కలహాల నుంచి విముక్తికి ఈ స్వామిని ఆరాధిస్తారంటున్నారు. ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. వినాయక చవితి 2026- గణపతి ప్రతిష్ఠాపనకు సుముహూర్తాలు ఇవే! గణపయ్య మెచ్చే "ప్రసాదాలు" ఇవేనట! - వీటిని నైవేద్యంగా పెట్టడం వల్ల అనేక ఇబ్బందులు తొలగుతాయట!

# భారత రాజకీయ చరిత్రలోనే అజేయ శక్తి కేసీఆర్ సాధించిన 14 విజయాల చారిత్రాత్మక రికార్డు

-ఒక రాష్ట్ర ఆకాంక్ష కోసం పోరాడి సాధించిన ఏకైక ప్రజానేత అపూర్వ ప్రస్థానం

తెలంగాణ పత్రిక స్పెషల్ స్టోరీ

భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ రికార్డులను తిరగరాసిన అరుదైన ప్రజా నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు. స్వతంత్ర భారత దేశంలో ఒక ఉద్యమాన్ని నిర్మించి, స్వరాష్ట్రాన్ని సాధించి, ముఖ్యమంత్రిగా పీఠాన్ని అధిరోహించిన నేతల్లో 14 ప్రత్యక్ష ఎన్నికల్లో జయకేతనం ఎగరేసిన నాయకుడు మరొకరు లేరంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. శాసనసభకు 9 సార్లు ఎమ్మెల్యేగా, పార్లమెంట్‌కు 5 సార్లు ఎంపీగా విజయం సాధించి మొత్తం 14 ఎన్నికల గెలుపుల మైలురాయిని చేరుకోవడమనేది జాతీయ రాజకీయ చరిత్రలోనే ఒక సువర్ణాధ్యాయం. ఒక ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన కేసీఆర్ ఉద్యమ పటిమ, ప్రజాదరణ ముందు ప్రత్యర్థులు ఎప్పుడూ నిలబడలేకపోయారు. భారతదేశ వ్యాప్తంగా అత్యధిక సార్లు గెలిచిన నాయకులు కూడా ఒకే చట్టసభకు పరిమితమైన సందర్భాలు ఉన్నాయి. కానీ శాసనసభలోనూ, పార్లమెంట్‌లోనూ ప్రతిపాదించిన ప్రతి ఎన్నికలోనూ గెలుపొందుతూ ప్రజల చెరగని విశ్వాసాన్ని సంపాదించుకున్న అరుదైన ఘనత ఒక్క కేసీఆర్‌కే సాధ్యమైంది. దేశంలోని ఇతర దిగ్గజ రాజకీయ నాయకుల ఎన్నికల విజయాల రికార్డులు: కేసీఆర్ (తెలంగాణ): 9 సార్లు ఎమ్మెల్యేగా మరియు 5 సార్లు ఎంపీగా మొత్తం 14 విజయాలతో అగ్రస్థానంలో నిలిచారు. గణపత్‌రావ్ దేశ్‌ముఖ్ (మహారాష్ట్ర): మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో 11 సార్లు ఎమ్మెల్యేగా



గెలుపొందారు. ఇంద్రజిత్ గుప్తా (పశ్చిమ బెంగాల్): పార్లమెంట్ చరిత్రలో అత్యధికంగా 11 సార్లు లోక్‌సభ ఎంపీగా విజయం సాధించారు. జ్యోతి బసు (పశ్చిమ బెంగాల్): వరుసగా 11 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పాలించారు. అటల్ బిహారీ వాజ్‌పేయీ: 10 సార్లు లోక్‌సభకు, 2 సార్లు రాజ్యసభకు ఎంపికయ్యారు. వైఎస్ రాజశేఖర రెడ్డి (ఆంధ్రప్రదేశ్): 6 సార్లు ఎమ్మెల్యేగా, 4 సార్లు ఎంపీగా మొత్తం 10 సార్లు విజయం సాధించారు.

**కేసీఆర్ చారిత్రాత్మక 14 విజయాల ప్రస్థానం:**

**1985 సిద్దిపేట ఎమ్మెల్యే విజయం**
**1989 సిద్దిపేట ఎమ్మెల్యే విజయం**
**1994 సిద్దిపేట ఎమ్మెల్యే విజయం**
**1999 సిద్దిపేట ఎమ్మెల్యే విజయం**
**2001 సిద్దిపేట ఎమ్మెల్యే ఉపఎన్నిక విజయం**
**2004 సిద్దిపేట ఎమ్మెల్యే విజయం**
**2004 కరీంనగర్ ఎంపీ విజయం**
**2006 కరీంనగర్ ఎంపీ ఉపఎన్నిక విజయం**
**2008 కరీంనగర్ ఎంపీ ఉపఎన్నిక విజయం**
**2009 మహబూబ్‌నగర్ ఎంపీ విజయం**
**2014 మెదక్ ఎంపీ విజయం**
**2014 గజ్వేల్ ఎమ్మెల్యే విజయం**
**2018 గజ్వేల్ ఎమ్మెల్యే విజయం**
**2023 గజ్వేల్ ఎమ్మెల్యే విజయం**

తెలంగాణ అస్తిత్వాన్ని, సంస్కృతిని పునరుద్ధరిస్తూ, ప్రజాక్షేమానికి సంక్షేమ పథకాలను అందిస్తూ, ప్రత్యేక రాష్ట్ర కల సాకారం చేసిన కేసీఆర్ ప్రజాదరణ, వ్యూహచతురత భారత రాజ్యాంగ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి.

# మట్టి గణపతులనే పూజించాలి

-వై ఆర్ పి ట్రస్ట్ ఆధ్వర్యంలో 500 విగ్రహాల పంపిణీ

తెలంగాణ పత్రిక , సెప్టెంబర్ 13 :

పర్యావరణ పరిరక్షణ కోసం వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని కట్టంగూరు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు రామడుగు శ్రీనివాస శర్మ, నాయకులు మిట్టపల్లి శివశంకర్ లు పిలుపునిచ్చారు. నల్లగొండకు చెందిన వై పి ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎలిశాల రవి ప్రసాద్, ఆర్గనైజర్ యామా దయాకర్ ల సహకారంతో ఆదివారం మండలకేంద్రంలో 500 మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం ప్రకృతితో ముడిపడిన పండుగ అని గుర్తు చేశారు. ప్రకృతిలో సహజసిద్ధంగా లభించే మట్టితో విగ్రహాలను తయారు చేసుకొని వివిధ రకాల ఆకులతో కూడిన పత్రితో గణనాధుని పూజించడం మన ఆచారం అన్నారు. అలా చేయడం వల్ల మట్టి విగ్రహాలు, పత్రిని స్థానిక నీటి వనరుల్లో నిమజ్జనం చేయడంతో ఆ నీరు పరిశుద్ధమవుతుందని చెప్పారు. కాలక్రమేనా మట్టి విగ్రహాలకు బదులు వివిధ రకాల రసాయనాలతో తయారుచేసిన విగ్రహాలను వాడడం వల్ల పర్యావరణానికి ప్రమాదం ఏర్పడుతుందని తద్వారా చెరువులు నీటి వనరులు




కలుషితమైపోతున్నాయని అన్నారు. పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించాలన్న తలంపుతో ఎ లిశాల రవి ప్రసాద్ గత కొన్ని ఏళ్లుగా లక్షలాది రూపాయల వ్యయంతో పవిత్ర గంగా మట్టితో తయారుచేసిన వేలాది విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇట్టి విగ్రహాలను తీసుకెళ్లేందుకు నిమజ్జనం చేసేందుకు ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించకుండా జూట్ బ్యాగులను సైతం అందించడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మట్టి విగ్రహాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో తమ సేవలను కట్టంగూరు మండలానికి విస్తరించిన రవి ప్రసాద్ తో పాటు అందుకు సహకరించిన యామాద యాకర్‌లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల కృష్ణమూర్తి, మిట్టపల్లి శ్రీనివాస్, కొల్లూరు శివప్రసాద్, గడగోజు రఘుమాచారి, గాధగోని వెంకన్న, ముక్కామల శీను, సుంకర బోయిన అశోక్, చింతల సైదులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

# “సకల విఘ్నాలను తొలగించే తొలిపూజ్యుని పండుగ...!

**వినాయక చవితి...!!!**

1892 లో ప్రజా వ్యతిరేక అసెంబ్లీ చట్టం ద్వారా హిందూ సమావేశాలపై బ్రిటిష్ ప్రభుత్వం నిషేధాన్ని విధించింది. భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు లోకమాన్య తిలక్, బ్రిటీష్ వారిపై భారత స్వాతంత్ర్యోద్యమం మద్దతుగా ప్రజలందరిలో జాతీయ స్ఫూర్తి రగిలించే ఏ చిన్న అవకాశాన్ని వదిలిపెట్టలేదు. దేశవ్యాప్తంగా అందరినీ ఒక్కటి చేసే సంకల్పంతో ఇప్పుడు నిరంతరంగా సాగుతున్న గణపతి ఉత్సవాలు, శివాజీ ఉత్సవాలు మొదటిసారిగా ప్రారంభించి సాధించాడు. భారతీయుల పూజా మందిరాల్లో జరిగే గణేశ పూజకు సామూహికమైన, సామాజికమైన, సార్వజనీనమైన ప్రాధాన్యత అందించడంలో అతను చేసిన కృషి అనన్య సామాన్యం.

**పూజా విశేషాలు...!!**

వినాయక చవితి నాడు విఘ్నేశ్వరుడిని 21 రకాల ఆకులతో పూజిస్తారు.

మాచీ పత్రం/మాచిపత్రి –
బృహతీ పత్రం/ములక
బిల్వ పత్రం/మారేడు
దూర్వా పత్రం/గరిక
దత్తూర పత్రం/ఉమ్మెత్త
బదరీ పత్రం/రేగు
అపామార్గ పత్రం/ఉత్తరేణి
తులసీ పత్రం/తులసి
చూత పత్రం/మామిడి
కరవీర పత్రం/గన్నేరు
విష్ణుక్రాంత పత్రం/శంఖపుష్పం
దాడిమీ పత్రం/దానిమ్మ
దేవదారు పత్రం/దేవదారు
మరువక పత్రం/ధవనం, మరువం
సింధువార పత్రం/వావిలి
జాజి పత్రం/జాజిమల్లి
గండకీ పత్రం/లతాదూర్వా (కామంచి ఆకులు)
శమీ పత్రం/జమ్మి
అశ్వత్థ పత్రం/ రావి
అర్జున పత్రం/ తెల్ల మద్ది
అర్క పత్రం/జిల్లేడు.

**విఘ్నేశ్వరుని కథ...!!**

సూత మహాముని శౌనకాది మహా మునులకు విఘ్నేశ్వరుని కథ ఇలా చెప్పాడు. పూర్వం గజ రూపం కల రాక్షసుడొకడు పరమ శివుని కొరకు ఘోరమైన తపస్సు చేసాడు. అతని తపస్సుకు మెచ్చి భక్త సులభుడైన పరమేశ్వరుడు ప్రత్యక్షమై ‘భక్తా! నీ కోరికేమి?’ అని అడుగగా, ఆ రాక్షసుడు, స్వామీ! నీవు ఎల్లప్పుడూ నా ఉదరం నందే నివసించాలి’ అని కోరాడు. శివుడు అతని కోరికను మన్నించి, గజాసురుని కడుపులో ప్రవేశించి నివసించసాగాడు.

కొద్ది రోజులకు పార్వతీ దేవికి ఈ విషయం తెలిసి చాలా విచారించి, మహా విష్ణువును ప్రార్థించి, ‘ఓ దేవదేవా! ఇంతకు ముందు కూడా మీరే నా భర్తను యుక్తితో భస్మాసురుని బారి నుంచి కాపాడారు. ఇప్పుడు కూడా మీరే ఏదైనా ఉపాయంతో, మహా శివుని కాపాడవలసింది’ అని వేడుకుంది. శ్రీహరి ఆమెకు ధైర్యం చెప్పి పంపించి వేశాడు.

శ్రీహరి గంగిరెద్దు మేళమే సరైన ఉపాయంగా తలచి, నందీశ్వరుని గంగిరెద్దుగా, బ్రహ్మాది దేవతలను వివిధ వాయిద్యకారులుగా మార్చి, గజాసురుని పురానికి వెళ్లి సన్నాయి వాయిస్తూ, నందిని ఆడించారు. దానికి తన్మయుడైన గజాసురుడు ‘మీకేం కావాలో కోరుకోండి!’ అనగా, విష్ణుమూర్తి ‘ఇది మహామైన నందీశ్వరుడు. శివుని వెతుక్కుంటూ వచ్చింది. కాబట్టి నీ దగ్గర ఉన్న శివుడిని ఇచ్చెయ్యి’ అని అడిగాడు. వెంటనే ఆ కోరిక కోరింది వేరెవరో కాదు, సాక్షాత్తూ శ్రీ మహావిష్ణువే అని గ్రహించాడు. తనకిక మరణం తథ్యం అని గ్రహించి, శివునితో ‘నా శిరస్సును లోకమంతా ఆరాధించబడేటట్లుగా అనుగ్రహించి, నా చర్మం నీ వస్త్రంగా ధరించమని’ వేడుకొన్నాడు.

అభయమిచ్చిన తరువాత, విష్ణుమూర్తి నందికి సైగ చేయగా, నంది తన కొమ్ములతో గజాసురుని చీల్చి చంపాడు. బయటకు వచ్చిన శివుడు శ్రీహరిని స్తుతించాడు. అప్పుడు విష్ణుమూర్తి ‘ఇలా అపాత్ర దానం చేయకూడదు. దుష్టులకిలాంటి వరాలిస్తే పాముకు పాలు పోసి పెంచినట్టవుతుంది’ అని చెప్పి అంతర్థానమయ్యాడు.

**వినాయక జననం...!!**

కైలాసంలో పార్వతీ దేవి శివుని రాక గురించి విని, చాలా సంతోషించి, తల స్నానం చేయటానికై నలుగు పెట్టుకుంటూ, ఆ నలుగుతో ఒక బాలుని రూపాన్ని తయారు చేసి, ఆ బొమ్మకు ప్రాణం పోసి ద్వారం వద్ద కాపలాగా ఉంచి, ఎవరినీ రానివ్వ వద్దని చెప్పింది. ఆ బాలుడు సాక్షాత్తూ పరమేశ్వరునే ఎదుర్కొని తల్లి ఆనతి నెర వేర్చాడు. ఆ ధిక్కారానికి కోపం వచ్చిన పరమశివుడు అతని శిరచ్ఛేదంగావించి లోపలికి వెళ్లాడు.

అప్పటికే పార్వతీ దేవి స్నానం ముగించి చక్కగా అలంకరించుకుని, పతిదేవుని రాకకై ఎదురు చూస్తోంది. శివునికి ఎదురెల్లి ప్రియ సంభాషణలు చేస్తుండగా ద్వారం దగ్గర ఉన్న బాలుని విషయం వచ్చింది. శివుడు చేసిన పని విని ఎంతో దుఃఖించగా, శివుడు కూడా చింతించి, గజాసురుని శిరస్సును అతికించి ఆ బాలుని బ్రతికించాడు. అందువల్ల ‘గజాననుడు’గా పేరు పొందాడు. అతని వాహనం అనింద్యుడనే ఎలుక. గజాననుడు తల్లిదండ్రులను భక్తి శ్రద్ధలతో కొలిచేవాడు. కొన్నాళ్లకు పార్వతీ పరమేశ్వరులకు కుమార స్వామి పుట్టాడు. అతని వాహనం నెమలి. అతను మహా బలశాలి.

ఒక రోజు దేవతలు, మునులు పరమేశ్వరుని దగ్గరకు వెళ్లి ‘మాకు ఏ పనిచేసినా విఘ్నం రాకుండా కొలుచుకోవడానికి వీలుగా ఒక దేవుడిని కనికరించమని’ కోరారు. ఆ పదవికి గజాననుడు, కుమార స్వామి ఇద్దరూ పోటీ పడ్డారు. ఆ సమస్య పరిష్కరించడానికి శివుడు, ‘మీలో ఎవరైతే ముల్లోకాలలోని అన్ని పుణ్య నదులలో స్నానం చేసి ముందు వస్తారో, వాళ్లే ఈ పదవికి అర్హులు’ అన్నాడు. దానికి అంగీకరించిన కుమార స్వామి వెంటనే తన నెమలి వాహనమెక్కి వెళ్లి పోయాడు. గజాననుడు మాత్రం చిన్న బోయిన ముఖంతో ‘తండ్రీ! నా బలాబలాలు తెలిసీ మీరిలాంటి షరతు విధించటం సబబేనా? నేను మీ పాద సేవకుడిని కదా! నా మీద దయ తలచి ఏదైనా తరుణోపాయం చెప్పమని కోరాడు. అంతట శివుడు దయతో ఈ మంత్రం చెప్పాడు.

“సకృన్ నారాయణే త్యుక్త్వా పుమాన్ కల్పశత త్రయం! గంగాది సర్వతీర్థేషు స్నాతో భవతి పుత్రక!’

కుమారా! ఇది నారాయణ మంత్రం! ఇది ఒకసారి జపిస్తే మూడు వందల కల్పాలు పుణ్య నదులలో స్నానం చేసినట్టవుతుంది. షరతు విధించిందీ తండ్రే, తరుణోపాయం చూపిందీ తండ్రే కాబట్టి, ఇంక తాను గెలవగలనో లేదో, కుమార స్వామి తిరుగుతూ ఉంటే నేను ఇక్కడే ఉండి ఎలా గెలుస్తాను? అని సందేహించకుండా, ఆ మంత్రం మీద భక్తి శ్రద్ధలతో జపించుచూ, మూడు మార్లు తల్లిదండ్రులకు ప్రదక్షిణ చేసి కైలాసంలోనే ఉండి పోయాడు.

అక్కడ కుమార స్వామికి, మూడు కోట్ల యాభై నదులలో, ఏ నదికెళ్లినా అప్పటికే గజాననుడు ఆ నదిలో స్నానం చేసి తనకెదురు వస్తున్నట్లు కనిపించే వాడు. అన్ని నదులూ తిరిగి, కైలాసానికి వచ్చేసరికి అన్నగారు, తండ్రి పక్కనే ఉన్నాడు. తన అహంకారానికి చింతించి, ‘తండ్రీ! అన్నగారి మహిమ తెలియక ఏదో అన్నాను. నన్ను క్షమించి అన్నకు ఆధిపత్యం ఇవ్వండీ’ అన్నాడు.

**విఘ్నేశాధిపత్యం...!!!**

ఒక రోజు దేవతలు, మునులు పరమేశ్వరుని దగ్గరకు వెళ్లి ‘మాకు ఏ పనిచేసినా విఘ్నం రాకుండా కొలుచుకోవడానికి వీలుగా ఒక దేవుడిని కనికరించమని’ కోరారు. ఆ పదవికి గజాననుడు, కుమార స్వామి ఇద్దరూ పోటీ పడ్డారు. ఆ సమస్య పరిష్కరించడానికి శివుడు, ‘మీలో ఎవరైతే ముల్లోకాలలోని అన్ని పుణ్య నదులలో స్నానం చేసి ముందు వస్తారో, వాళ్లే ఈ పదవికి అర్హులు’ అన్నాడు. దానికి అంగీకరించిన కుమార స్వామి వెంటనే తన నెమలి వాహనమెక్కి వెళ్లి పోయాడు. గజాననుడు మాత్రం చిన్న బోయిన ముఖంతో ‘తండ్రీ! నా బలాబలాలు తెలిసీ మీరిలాంటి షరతు విధించటం సబబేనా? నేను మీ పాద సేవకుడిని కదా! నా మీద దయ తలచి ఏదైనా తరుణోపాయం చెప్పమని కోరాడు. అంతట శివుడు దయతో ఈ మంత్రం చెప్పాడు.

“సకృన్ నారాయణే త్యుక్త్వా పుమాన్ కల్పశత త్రయం! గంగాది సర్వతీర్థేషు స్నాతో భవతి పుత్రక!’

కుమారా! ఇది నారాయణ మంత్రం! ఇది ఒకసారి జపిస్తే మూడు వందల కల్పాలు పుణ్య నదులలో స్నానం చేసినట్టవుతుంది. షరతు విధించిందీ తండ్రే, తరుణోపాయం చూపిందీ తండ్రే కాబట్టి, ఇంక తాను గెలవగలనో లేదో, కుమార స్వామి తిరుగుతూ ఉంటే నేను ఇక్కడే ఉండి ఎలా గెలుస్తాను? అని సందేహించకుండా, ఆ మంత్రం మీద భక్తి శ్రద్ధలతో జపించుచూ, మూడు మార్లు తల్లిదండ్రులకు ప్రదక్షిణ చేసి కైలాసంలోనే ఉండి పోయాడు.

అక్కడ కుమార స్వామికి, మూడు కోట్ల యాభై నదులలో, ఏ నదికెళ్లినా అప్పటికే గజాననుడు ఆ నదిలో స్నానం చేసి తనకెదురు వస్తున్నట్లు కనిపించే వాడు. అన్ని నదులూ తిరిగి, కైలాసానికి వచ్చేసరికి అన్నగారు, తండ్రి పక్కనే ఉన్నాడు. తన అహంకారానికి చింతించి, ‘తండ్రీ! అన్నగారి మహిమ తెలియక ఏదో అన్నాను. నన్ను క్షమించి అన్నకు ఆధిపత్యం ఇవ్వండీ’ అన్నాడు.

ఆ విధంగా భాద్రపద శుద్ధ చవితి రోజు గజాననుడు, విఘ్నేశ్వరుడైనాడు. ఆ రోజు అన్ని దేశాల లోని భక్తులందరూ విఘ్నేశ్వరునికి అనేక రకాలైన పిండి వంటలు, కుడుములు, టెంకాయలు, పాలు, తేనె, అరటి పళ్లు, పానకం, వడ పప్పు సమర్పిస్తారు. విఘ్నేశ్వరుడు, తృప్తి పడి తిన్నంత తిని, తన వాహనానికి పెట్టి, తీసుకెళ్ల గలిగినంత తీసుకుని భుక్తాయాసంతో చీకటి పడే వేళకు కైలాసం చేరుకున్నాడు. ఎప్పటిలాగా తల్లి దండ్రులకు వంగి నమస్కారం చేయబోతే తన వల్ల కాలేదు. చేతులసలు నేల కానితేనా? పొట్ట వంగితేనా? అలా విఘ్నేశ్వరుడు అవస్థ పడుతుంటే, శివుని శిరస్సుపై ఉన్న చంద్రుడు పక పకా నవ్వాడు. చంద్రుని చూపు సోకి వినాయకుని పొట్ట పగిలి కుడుములన్నీదొర్లు కుంటూ బయటకు వస్తాయి.

పార్వతీ దేవి దుఃఖించుచూ, చంద్రుని ఇలా శపించింది. ‘ఓరి పాపాత్ముడా! నీ చూపు తగిలి నా కొడుకు మరణించాడు. అందుకని నిన్ను చూసిన వాళ్లు, పాపాత్ములై నీలాపనిందలు పొందుతారు.’

**వినాయక చతుర్థి- జ్యోతిర్వేదం...!!!**

సూర్యుడు అస్తమించగానే తూర్పున కొన్ని చుక్కలు ఉదయించును. ఆ చుక్కలు రాత్రియంతయు ఆకాశాన మెరసి, సూర్యోదయమగు వేళకు పడమట అస్తమించును. అదేవేళకు మరికొన్ని చుక్కలు తూర్పున ఉదయించును. పున్నమినాడు సూర్యుడస్తమించే వేళకే చంద్రుడు తూర్పున ఉదయించును. అవేళ చంద్రోదయమప్పుడు తూర్పున ఏచుక్క ఉదయించునో ఆచుక్కను బట్టి ఆనెలకు పేరు ఏర్పడింది. ఈ విధంగా ఆయామాసములనుబట్టియు, కాలగతులనుబట్టియు చుక్కలు మన భూమిచుట్టును తిరుగుచున్నట్లు కనబడును. ఈ పరిభ్రమణ సందర్భాలలో కొన్ని చుక్కలు సుమారు రెండు వారాల కాలం సూర్యునితోనే ఉదయించి, సూర్యునితోనే అస్తమించుచూ, రాత్రులు ఏ వేళప్పుడు చూచినను మనకు కనబడవు. ఆ దినాలు ఆ నక్షత్రమునకు “’కార్తె”’ దినం అందురు. సూర్యాస్తమైన తరువాత సూర్యోదయమగువరకును, రాత్రి ఏ వేళ చూచినను ఏ నక్షత్రపు కార్తెలో ఆనక్షత్రం మనకు కనబడదు. గ్రహముల విషయంలో ఈ కాలంను ‘”మూఢం”’ అంటారు. మూఢం పోగానే ఇవి మరలా కనబడును.

ఏనుగు తొండం, లంబోదరం, ఎలుక వాహనంతో కూడిన నక్షత్రస్వరూపుడగు విఘ్నరాజు ఉత్తరాకాశాన ఆనాడు సూర్యోదయ పూర్వం తూర్పున ఉదయించును. తొలినాడు విఘ్నేశ్వర చవితి. మరునాడే ఋషిపంచమి. కాబట్టి సప్త ఋషులు ప్రక్కనే మనం విఘ్నేశ్వర నక్షత్రాలను చూడగలం. సప్త ఋషులు ఏడు కొంగలు ఎగురుచున్నట్లు కనబడునని భాసుడు వర్ణించాడు. పడమటి దేశాలవారు ఇవి నాగలి వలె ఉన్నవందురు. మరి కొందరు భల్లూకం-పెద్ద ఎలుగుబంటి “ద గ్రేట్ బేర్ ఆర్ ఉర్సా మేజర్” రూపంలో ఉన్నాయంటారు. ఈ విఘ్నేశ్వర నక్షత్రాలు (ఎలుక-ఏనుగు) కనిపిస్తున్నవని పలు శాస్త్రకారులు నిరూపించారు. గ్రిమల్ది రచించిన కేటలాగ్ ఆఫ్ జోడియాక్స్ అండ్ ప్లానిస్ఫెర్స్ ఈటీసి. అనే గ్రంథంలో 31 పుటలో చీనా నక్షత్రటలముల పట్టికలో నెం146 రు నమోదులో ఎలుక రూపం గ్రంథస్థము చేయబడింది. భూభ్రమణం మొదలగు అనేక కారణములవలన ఒకనాటి సూర్యోదయానికు ముందు ఉదయించిన నక్షత్రం మరునాడు నాలుగు నిముషాల ముందు ఉదయించును. పదునైదు దినాలలో 15 ః 4 =60 నిముషాలు, అనగా ఒక గంటకు ముందు ఉదయించును. నెలరోజులలో రెండుగంటలు ముందు ఉదయించును. 6 నెలలో 12 గంటలముందు ఉదయించును. అనగా సూర్యస్తమానం వేళకు తూర్పున ఉదయించును. కాగా, భాద్రపద శుద్ధచవితినాడు సూర్యోదయానికు ముందు తూర్పున ఉదయించిన విఘ్నేశ్వర నక్షత్రం చైత్రశుద్ధ చవితినాడు సూర్యాస్తమైన తరువాత తూర్పున



కనబడును. కాబట్టి ఆనాడు వేదాలలో గణేశపూజ చేయమని చెప్పబడింది.

**మాఘశుద్ధ చతుర్థి...!!!**

లెక్క ప్రకారం చైత్రశుద్ధ చవితినాడే వినాయక నక్షత్రం సూర్యాస్తమయం కాగానే తూర్పున లభించవలసింది. కానీ విఘ్నేశ్వర నక్షత్రాలు, సప్తఋషులును ధ్రువసమీపాన కానవస్తారు. ధ్రువునకును, ధ్రువుని చుట్టు అతిసమీపంలో ప్రదిక్షిణం చేయు లఘుఋక్షపు చుక్కలకును ఉదయాస్తమానాలు లేవు. ఆ నక్షత్రాలకు సప్తఋషులును, విఘ్నేశ్వరనక్షత్రములును ఎంతో దూరమందు లేవు. క్రాంతి వృత్త స్థలమగు అశ్విని, భరణి, కృత్తిక మొదలగు నక్షత్రాలవలె తూర్పున ఉషఃకాల ప్రథమ దర్శనం మొదలు సాయం సమయ ప్రథమదర్శనంనకు మధ్య ఈ విఘ్నేశ్వరనక్షత్రంలకు 6 నెలలు గడిచిపోనక్కర్లేదు; సప్తఋషులు మఘనక్షత్రంతోనే ఉదయమగుదురు. ఆ ప్రక్కనున్న విఘ్నేశ్వరుడు అంతకుముందే ఉదయమగును. కనుక మాఘశుద్ధ చతుర్థి నాటికే ప్రత్యక్షంగా విఘ్నేశ్వరుని సాయంకాలాన సూర్యాస్తమానం కాగానే చూడగలుగుదుం. ఈ కారణం చేతనే మన పంచాంగకర్తలు గతానుగతకంగా మాఘశుద్ధ చతుర్థినాడు గణేశపూజ విధించారు. కీ.శే. జ్యోతిశ్శాస్త్రపండితులు డి.స్వామికణ్ణుపిళ్ళై- దివాన్ బహుదూర్ ఈ మాఘశుద్ధ చవుతి గణేశచతుర్థియని రాసారు.

**ఖగోళదృశ్యాలలో విఘ్నేశ్వరుని కథ...!!**

ఖగోళంలో అశ్విని, భరణి, కృత్తిక నక్షత్రాలు మూడును నాగవీధి అనియు, రోహిణి, మృగశిర, ఆర్ద్రనక్షత్రాలు గజవీధి అనియు పురాణాలన్నియూ తెలుపుచున్నవి. కాబట్టి ఆర్ద్రనక్షత్రం రుద్రుడు-ఈశ్వరుడు. ఈశ్వరుడు గజవీధిలో అనగా గజునిలో ఇరుకుకొని ఉండవలసి వచ్చింది. పిమ్మట రాశీవిభాగం వచ్చింది. మొదటి మూడురాసులును మేషం, వృషభం, మిథునం. అందు మేషం అశ్వినింభరణిం కృత్తిక1/4; వృషభం కృత్తిక 3/4 ం రోహిణి ం మృగశిర 1/2. ఈ వృషభరాశియే నంది. ఈ వృషభం వచ్చి నందిని చంపింది. కాగా మృగరాశిలో సగం; ఆర్ద్రనక్షత్రం పూర్తిగాను, పునర్వసులో 3/4-అవి మిథునం లోనికి పోయినవి. గజవీధినుండి -అనగా గజనిలో నుండి ఆర్ద్రం వెలికితీసి, వృషభం ఆర్ద్రకు వాహనంను, ధ్వజాన్ని నై ఆర్ద్రను మిథునంలో చేర్చుటకు తోడ్పడింది. అంతకుముందు గజుని మూలముగా వేరైన పార్వతీపరమేశ్వర మిథునమిపుడేకం కాగల్గింది. గజచర్మ రూపాన్ని స్ఫురింపజేయు చిన్న చుక్కలు అనేకంగా ఆరుద్ర సమీపాన మీదుగా ఉన్నాయి. పార్వతీ పరమేశ్వరులకు ముద్దుబిడ్డడై, గజముఖుడై, పునర్వసుచుక్కలకు సమీపంలో సప్తఋషుల పక్కనే విఘ్నేశ్వరడున్నాడు. శివకేశవులందు భక్తిభావము గలవారికి విఘ్నేశ్వరుడు ప్రథమపూజ్యుడై ఖగోళములో సంబంధము కలుపుచున్నాడు. శివాలయాలలో నందులు (వృషభరాశి) సంజ్ఞములై ఉన్నాయి.

**శ్యమంతకోపాఖ్యానం...!!**

మఘంపుబ్బంఉత్తర 1/4- సింహరాశి. సప్తఋషులు మఘనక్షత్రముతో ఉదహరింతురు. సప్తఋషులకు సంస్కృతంలో బృహదృక్షం, అనగా పెద్ద ఎలుగుబంటి అని పేరు. అదే ఈ కథలో జాంబవంతుడు.సప్తఋషులలో పడమటి చుక్కలు రెండును ఇటు మఘ, అంగా సింహంను, అటు ధ్రువుని చూపును. ధ్రువుడు చిన్న ఎలుగుబంటి అనే లఘుఋక్షంలోనివాడు. చిన్న ఎలుగుబంటే జాంబవంతుని కుమారుడు.శ్యమంతకమణి ఆకాశాన నుండి సింహరాశిని, సప్తర్షిమందలమును, లఘుఋక్షమును దాటి పడిన ఒక వజ్రమని ఊహించవచ్చును. విశిష్టమైన తేజస్సు (ఝుఎఅశీ-ూ౩ఱజ౮ఎ) చురుకు గలిగినదై నీచలోహాలను అపరిమితంగా బంగారము క్రింద మార్చగలిగిన శక్తి ఉందని ఊహించవచ్చు. లేక సూర్యునినే మణిక్రింద వర్ణించిరో? ఆమణికి రాశితోడను, సప్తర్షిమండలంతోను, లఘుఋక్షంతోను ఏదో సంబంధం కలిగి ఉన్నట్లు కనబడుతుంది. విఘ్నేశ్వరచవితినాడు సాధారణంగా హస్తనక్షత్రంతో చంద్రుడు కూడి ఉండును. అనగా ఆవేళ నక్షత్రం హస్త. హస్తి అనగా ఏనుగు తొండం గల జంతువు. విఘ్నేశ్వరునికి ఏనుగు తొండముంది. హస్త నక్షత్రానికి సవితృ అభిదేవత. సవితృ అనగా సూర్యుడని అర్థం. సత్రాజిత్తు సూర్యుని ఆరాధించి శ్యమంతకమణిని సంపాదించెనని పురాణాలు చెపుతున్నాయి. ఇక్కడ మరికొన్ని విషయాలు తెలియవలసి ఉన్నాయి. ఈ నక్షత్రాలకు శ్యమంతకోపాఖ్యానమునకు గల వివరాలు మరికొంత పరిశీలించవలసి ఉంది.

పీట్ల శివకుమార్ సీనియర్ జర్నలిస్టు

# షార్ట్‌సర్క్యూట్ బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13:





షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఇంట్లో జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన కుటుంబానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ భరోసా కల్పించారు. ఈ నెల 11న సాయంత్రం 7 గంటల సమయంలో 125-గాజులరామారం డివిజన్ పరిధిలోని రావి నారాయణరెడ్డి నగర్‌లో రెడ్డి ల్యాబ్స్ శ్రీనివాస్ ఇంట్లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ప్రమాదం జరిగింది. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని, కుటుంబానికి అండగా ఉంటామని శ్రీనివాస్‌కు భరోసా ఇచ్చారు. షార్ట్‌సర్క్యూట్ కారణంగా తీవ్రంగా నష్టపోయిన బాధితుడికి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను ఫోన్‌లో ఆదేశించారు. విద్యుత్ అధికారులతో చర్చించి నష్టపరిహారం అందేలా చూస్తామని ఆయన తెలిపారు.

# కేసీఆర్ రావాలి.. సీఎం కావాలి బీఆర్ఎస్ వైపే ప్రజల మొగ్గు

**-తిమ్మాయపల్లికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరిక**

నంగునూరు, సెప్టెంబర్ 13(తెలంగాణ పత్రిక):



బీఆర్ఎస్ పార్టీ వైపు ప్రజల మొగ్గు పెరుగుతోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయపల్లి మధిర బాషా గూడెం గ్రామానికి చెందిన పలువురు ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గుండెబోయిన రాజు, కలకుంట్ల సాగర్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

**కేసీఆర్ పాలనకు.. కాంగ్రెస్ పాలనకు తేడా తెలిసింది**

బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనకు, ప్రస్తుత కాంగ్రెస్ పాలనకు ఉన్న తేడా ప్రజలకు అర్థమైందని హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరిస్తారని అన్నారు. కేసీఆర్ మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. "కేసీఆర్ రావాలి.. మళ్లీ సీఎం కావాలి" అని ప్రజలు అంటున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి అందరూ కలిసి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలమాకుల పీఏసీఎస్ ఛైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, గ్రామ సర్పంచి రాజు పాల్గొన్నారు. మాజీ సర్పంచులు నర్సింలు, కృష్ణ, మాజీ ఎంపీటీసీ నర్సింలు భాను తదితరులు హాజరయ్యారు.

# వీకే కోల్ మైన్‌ను పరిశీలించిన డైరెక్టర్ పి-పీ

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13





ఆదివారంన డైరెక్టర్ (పిడపీ) కె. వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియాలోని వీకే కోల్ మైన్ (వి కే సి ఎం) ను సందర్శించి గని కార్యకలాపాలను సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా గనిలో కొనసాగుతున్న కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించిన డైరెక్టర్ పిడపీ, భద్రతా చర్యలు, సేఫ్టీ ప్రికాషన్స్, బొగ్గు డిస్పాచ్ స్థితి, ఓవర్‌బర్డెన్ రిమూవల్ (ఓబిఆర్) పనితీరు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గనిలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఉద్యోగి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ముందస్తు భద్రతా చర్యలు చేపడుతూ, సేఫ్టీ ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, డిస్పాచ్ లక్ష్యాలను సాధించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఓబిఆర్ పనితీరును మెరుగుపరచడం ద్వారా భవిష్యత్ ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గని కార్యకలాపాల్లో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటికి సత్వర పరిష్కారాలు చూపాలని, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉత్పత్తి, ఉత్పాదకతను పెంపొందించడంతో పాటు భద్రతకు పెద్దపీట వేయాలని డైరెక్టర్ పిడపీ సూచించారు. సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు అధికారులు, ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ( పీడపీ)తో పాటు ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ వెంకట రమణ, వీకేసీఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ జి శంకర్ , ఎస్ఎస్ఓ(సర్వే) వెంకటేశ్వర్లు , మేనేజర్ (ఫారెస్ట్రీ) రమణ రెడ్డి, ఎస్టేట్స్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బొంరాస్‌పేట్ మండల రెడ్డి సంఘానికి నూతన కార్యవర్గం

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ (13)



బొంరాస్‌పేట్: మండల రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యుల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన సంఘం సభ్యులు సమావేశానికి హాజరై సంఘం భవిష్యత్ కార్యక్రమా లు, సభ్యుల ఐక్యత, సామాజిక సేవా కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం సభ్యుల ఏకాభిప్రాయంతో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. సంఘం అధ్యక్షుడిగా ఎస్. తుల్జారెడ్డి (చౌదర్పల్లి), ఉపాధ్యక్షు డిగా పి. మహిపాల్‌రెడ్డి (ఎర్రుమల్ల), కార్యదర్శిగా ఎస్. రాఘవేందర్‌రెడ్డి (చౌదర్పల్లి)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శులుగా అంజిల్‌రెడ్డి (తుంకిమెట్ల), సుదర్శన్‌రెడ్డి (బురాన్‌పూర్)లను ఎంపిక చేశారు. నూతన కార్యవర్గం సంఘ కార్యకలా పాలను సమన్వయంతో నిర్వహిస్తూ సభ్యులందరినీ కలుపుకొని ముందుకు సాగాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. కార్యవర్గ సభ్యులుగా ఎల్. వెంకట్రాంరెడ్డి (చౌదర్పల్లి), రమణారెడ్డి (మెట్లకుంట), వెంకటరెడ్డి (రేగడి మైలారం), గోపాల్‌రెడ్డి (వడిచర్ల), జె. లక్ష్మీకాంత్‌రెడ్డి (చౌదర్పల్లి), ఎల్. రాజారామ్‌రెడ్డి (చౌదర్పల్లి), శ్రీనివాస్‌రెడ్డి (దుప్పచెర)లను ఎన్నుకున్నా రు. సంఘానికి సలహాలు, సూచనలు అందించేందుకు సలహాదారులుగా రామచందర్‌రెడ్డి (బొంరాస్ˆఎట్), ఎస్. రాజేష్‌రెడ్డి (చౌదర్పల్లి), ఏ. మల్లారెడ్డి (నందర్‌పూర్), గోవర్ధన్‌రెడ్డి (మెట్లకుంట)లను నియమించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి అందరి సహకారంతో పనిచేస్తామని తెలిపారు. మండలంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న సంఘ సభ్యుల మధ్య సమన్వయాన్ని పెంచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. సభ్యుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన విధంగా సంబంధిత వ్యక్తులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా చర్యలు చేపట్టాలని సమావేశంలో చర్చించారు. అలాగే విద్య, ఉపాధి, సామాజిక సేవ, యువత అభివృద్ధి వంటి అంశాల్లో సంఘం తరఫున భవిష్యత్‌లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించాలని సభ్యులు సూచించారు. సంఘ సభ్యుల కుటుంబాలకు అవసరమైన సమయంలో పరస్పర సహకారం అందించే విధంగా ఐక్యతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మండలంలోని అన్ని గ్రామాల సభ్యులను సంఘ కార్యకలాపాల్లో భాగస్వాములను చేసి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరగడంతో సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఎస్. తుల్జారెడ్డి, ఉపాధ్యక్షుడు పి. మహిపాల్‌రెడ్డి, కార్యదర్శి ఎస్. రాఘవేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, సలహాదారులకు సభ్యులు అభినందనలు తెలిపారు. నూతన కార్యవర్గం బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. మండలంలోని సంఘ సభ్యులందరి సహకారంతో భవిష్యత్ కార్యక్రమాలను నిర్వహిస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. సంఘం ఐక్యత, సభ్యుల సంక్షేమం, సామాజిక బాధ్యతలను దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగుతామని పేర్కొన్నారు. సమావేశం అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను సభ్యులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# మృతుడి నేత్రాలు సజీవం



ఓదెల సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక

ఓదెల మండల కేంద్రానికి చెందిన రాచర్ల లక్ష్మణ్ అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యులకు అవయవ శరీర దానంపై అవగాహన కల్పించారు నేత్రాలు దానం చేయడం వల్ల ఇద్దరు చూపు లేని వారికి చూపు కలిగించిన వారం అయితామని స్పందిస్తూ వెంటనే మృతుడు లక్ష్మణ్ నేత్రాలను దానం చేయడానికి ఒప్పుకొని సదా ఆశయ ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో హాసన్ ఐ బ్యాంకు టెక్నీషియన్ చందు సహకారంతో కార్నియా సేకరించి హైదరాబాద్ హై బ్యాంకు పంపారు నేత్రదానానికి సహకరించిన భార్య రాచర్ల కోరమ కొడుకులు కూతుర్లను బంధుమిత్రులను అభినందించిన సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మాచారి ఈ కార్యక్రమంలో సతీష్ కనిగిరి సర్పంచ్. మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ డాక్టర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి ఆగమనంతో పండుగ సందడి



మంగపేట, సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక):

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మంగపేట మండలంలో పండుగ సందడి నెలకొంది. వినాయక విగ్రహాలను మండపాలకు తీసుకువచ్చే కార్యక్రమం ఘనంగా కొనసాగుతోంది. యువత, భక్తులు ఉత్సాహంగా పాల్గొంటూ గణనాథుడికి ఘన స్వాగతం పలుకుతున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వినాయక విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై ఊరేగింపుగా తీసుకువస్తున్నారు. డప్పులు, భక్తి గీతాలు, గణపతి నామస్మరణలతో ప్రధాన వీధులు సందడిగా మారుతున్నాయి. చిన్నారులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ వినాయకుడి ఆగమనాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. మండపాలను రంగురంగుల విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. వినాయకుడి ప్రతిష్ఠాపన అనంతరం ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్వాహకులు సిద్ధమవుతున్నారు. ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని నిర్వాహకులు కోరారు. గణనాథుడి ఆగమనంతో మంగపేట మండలంలోని గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వినాయక నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# బిఆర్ఎస్‌కు బిగ్ ఝలక్

**-మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్‌లోకి రాజమల్ల సుకుమార్**



మంగపేట, సెప్టెంబర్ 13( తెలంగాణ పత్రిక ):

మంగపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ జిల్లా నాయకుడు, అఖినేపల్లి మల్లారం గ్రామానికి చెందిన రాజమల్ల సుకుమార్ బిఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క సమక్షంలో సుకుమార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. గతంలోనూ బిఆర్ఎస్‌కు చెందిన పలువురు ముఖ్య నాయకులు కాంగ్రెస్‌లో చేరగా, రానున్న రోజుల్లో ఆ పార్టీ నుంచి మరిన్ని భారీ వలసలు ఉండే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

## నూతన సీ.ఐ ని కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు



**పాలకుర్తి, సెప్టెంబర్ 13(తెలంగాణ పత్రిక):**

పాలకుర్తి నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన భరత్ సుమన్‌ను పాలకుర్తి బీఆర్ఎస్ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సీఐ భరత్ సుమన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. పాలకుర్తి సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు తమవంతు సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ అదుపుతప్పి యువకుడికి తీవ్ర గాయాలు

**తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13 కరీంనగర్ జిల్లా**



శంకరపట్నం మండలం కేశవపట్నానికి చెందిన పాశం జస్వంత్ (14) స్నేహితులతో కలిసి వినాయక విగ్రహం తీసుకురావడానికి మానకొండూరుకు వెళ్తుండగా తాడికల్ సమీపంలోని జాతీయ రహదారి-563 వంతెన కింద ట్రాక్టర్ అదుపు తప్పి ముగ్గురికి గాయాలయ్యాయి. జస్వంత్‌కు తలకు తీవ్ర గాయం కావడంతో 108 సిబ్బంది ఈఎంటీ గూడూరి సతీష్‌రెడ్డి, పైలట్ కేసేవేని శ్రీనివాసు ప్రథమ చికిత్స అందించి కరీంనగర్‌కు తరలించారు.

## గణేష్ ఆగమనం వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**-మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి- లక్ష్మణ్ కు ఆహ్వాన పత్రిక అందజేత**



**జగిత్యాల సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రం లో పురాణిపేట బీట్ బజార్ చౌరస్తా లోని శక్తిసేన యూత్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 14న,శ్రీ గణేష్ ఆగమనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా భక్తులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. భక్తిశ్రద్ధలతో జరిగే ఈ వేడుకకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు ఆహ్వానించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ ఈ పవిత్ర వేడుకను విజయవంతం చేయాలని శక్తి సేన యూత్ సభ్యులు కోరారు.

# నియోజకవర్గ సమస్యలను గాలికి వదిలేసిన కేటీఆర్

**-నెల చివరలో సిరిసిల్ల లో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ**
**-దళిత స్పీకర్ ను అవమాన పరిచిన బీఆర్ఎస్**
**-వారి బండారం బయట పడుతదనే అసెంబ్లీ దగ్గర కుట్ర**
**-కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గం ఇంచార్జ్ కే కే మహేందర్ రెడ్డి**





**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13**

ఈనెల చివరలో సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఉంటున్నదని సిరిసిల్ల ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా సభ ఉంటున్నదని అట్టి బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గం ఇంచార్జ్ కే కే మహేందర్ రెడ్డి అన్నారు ఆదివారం రోజున మండలం లోని దమ్మన్నపేట గ్రామంలో పలు కార్యక్రమాలలో మహేందర్ రెడ్డి పాల్గొన్నారు, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కే కే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎంఎల్ఏ లు వారి బండారం బయట పడుతున్నదనే అసెంబ్లీ కి రాకుండా కుట్రపూరితం గా వ్యవహరిస్తున్నారని కావాలనే కేసీఆర్ ఫామ్ హౌస్ ఆదేశాలతోఅసెంబ్లీ గేటు దగ్గర బూత్ పురాణం, దాడులకు ఎగబడి సస్పెన్షన్ చేయించుకున్నారని కే కే మహేందర్ రెడ్డి ఆరోపించారు,బీఆర్ఎస్ ఎంఎల్ఏ లు నాయకులు దళిత స్పీకర్ ప్రసాద్ కుమార్ ను బూతులు తిట్టి అవమానపరిచారని, పసుపు నీళ్లు పోసి శుద్ధి చేసి దళితుల ఆత్మ గౌరవాన్ని కించపరిచారన్నారు,ఇనుప కంచెలను ఛేదించి ప్రజాస్వామ్య హక్కుల పునరుద్ధరించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు,గత కేసీఆర్ ప్రభుత్వం అవినీతి, అక్రమాలకు పాల్పడి రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకొని 8 లక్షల 40 వేల కోట్ల రూపాయలు అప్పులు చేసిందన్నారు,అన్ని రకాల మాఫియాలను పెంచి పోషించి ధరణి పోర్టల్ పేరుతో రైతులను అరగొస పెట్టి మోసం చేసిన చరిత్ర కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావు లకే దక్కుతున్నదన్నారు, నెలకు 6750 కోట్ల రూపాయల మిత్తి కట్టుకుంటూ రాష్ట్రాన్ని సంక్షేమ,అభివృద్ధి పథంలో ముందుకు సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లుతున్నారని మహేందర్ రెడ్డి అన్నారు,గూడు లేని పేదలకు సిరిసిల్ల నియోజక వర్గంలో 5500 ఇండ్లు మంజూరు చేశామని 15 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామన్నారు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తున్నామని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం సీఎం రేవంత్ రెడ్డి అభిమతమన్నారు,బీసీ కులగణన,ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత కాంగ్రెస్ కే దక్కిందన్నారు,స్థానిక ఎంఎల్ఏ కేటీఆర్ నియోజక వర్గం సమస్యలు పట్టించుకోకుండా వాటిని గాలికి వదిలేసి చిల్లర మల్లర గా మాట్లాడుతూ అధికారమే పరమావధిగా రాష్ట్రమంతా తిరుగుతున్నారని మహేందర్ రెడ్డి ఆరోపించారు,స్థానిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు పోవలసిన బాధ్యత కేటీఆర్ కు లేదా అని మహేందర్ రెడ్డి ప్రశ్నించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు,మండల మాజీ అధ్యక్షుడు హమీద్, నాయకులు రాజనర్సింహరెడ్డి,బలరాం రెడ్డి, అజీమ్, బాల్ రెడ్డి, భాస్కర్ నాయక్,విఠల్ నాయక్, సంతోష్, శ్రీనివాస్, రఘువీర ప్రసాద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే వినాయక చవితి: ఊరు వాడ గణేష్ నామస్మరణ.. సందడిగా మారిన మండపాలు

**-వినాయక చవితి విశిష్టత-నవధాన్యాలు**
**-ఏకదంతా సమర్పణ వెనుక ఉన్న ఆధ్యాత్మిక రహస్యం**

**పాపన్నపేట, సెప్టెంబర్ 13:(తెలంగాణ పత్రిక)**

భాద్రపద శుద్ధ చవితి నాడు జరుపుకునే వినాయక చవితి తెలుగువారికి అత్యంత ప్రీతిపాత్రమైన పండుగ. ఏ పని ప్రారంభించినా విఘ్నాలు తొలగాలని తొలి పూజ అందుకునే విఘ్నేశ్వరుడి జన్మదినాన్ని దేశవ్యాప్తంగా ఎంతో వైభవంగా నిర్వహిస్తారు.

**వినాయక చవితి విశిష్టత**

సమస్త జీవరాశికి ఆధిపతి అయిన గణపతి పర్యావరణ పరిరక్షణకు, విజ్ఞానానికి ప్రతీక. పరమశివుడు పార్వతి దేవిల ముద్దుల పట్టిగా, గణాలకు అధిపతిగా సిద్ధి వినాయకుడు అవతరించిన పవిత్ర దినమిది. ఈ పండుగ కేవలం ఆధ్యాత్మికమైనదే కాకుండా మానవ సమాజానికి పర్యావరణ స్పృహను, ప్రకృతితో కలిసి జీవించాలనే సందేశాన్ని ఇస్తుంది.

**పర్యావరణ హితం-మట్టి గణపతి పూజ**

పూర్వం నుంచి వినాయక చవితికి చెరువులు, నదుల నుంచి తెచ్చిన పవిత్రమైన మట్టితో రూపుదిద్దుకున్న విగ్రహాలని పూజించడం ఆనవాయితీ. ప్రకృతి సిద్ధమైన మట్టి విగ్రహాలను పూజించి, నదుల్లో నిమజ్జనం చేయడం వల్ల నదీ గర్భాల్లో పూడిక తీత సహజంగా జరుగుతుంది. రసాయనాలు లేని మట్టి విగ్రహాల వాడకం పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుంది.

**21 పత్రాల విశిష్టత (ఏక వింశాంతి పత్ర పూజ)**

వినాయకుడికి చేసే పూజలో 21 రకాల ఆకులతో పూజించడం ప్రధానమైన ఘట్టం. మాచీ పత్రం,





బృహతీ పత్రం, బిల్వపత్రం, దుర్వారము (గరిక) ఉత్తరేణి వంటి 21 పత్రాలను అద్భుతమైన ఔషధ గుణాలు ఉన్నాయి. వర్షాకాలంలో వచ్చే రకరకాల వ్యాధులనుంచి ఉపశమనం పొందడానికి, ఇంట్లోని వాతావరణం పారిశుద్ధం కావడానికి ఈ పత్రపూజ దోహదపడుతుంది.

**ముఖ్యమైన పూజ విధులు**

గణపతి ప్రాణ ప్రతిష్ట: భద్రపద శుద్ధ చవితి శుభాకాంక్షలు వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి, షోడశపచార పూజలు నిర్వహిస్తారు. నైవేద్య సమర్పణ: బొజ్జ గణపయ్యకు అత్యంత ప్రీతిపాత్రమైన కుడుములు, ఉండ్రాళ్ళు, జిల్లేడు కాయలు, పప్పు బెల్లం నైవేద్యంగా సమర్పిస్తారు. వినాయక వ్రత కథ: పూజ ముగింపులు వినాయక వ్రత కథను చదువుకొని, అక్షతలు శిరస్సుపై వేసుకోవడం ద్వారా పూజ ఫలం లభిస్తుంది. చంద్ర దర్శన నిషేధం: చవితి నాటి రాత్రి చంద్రుడిని చూడకూడదని, చూస్తే నీలాపనిందలు వస్తాయని పురాణాలు చెప్తున్నాయి. ఒకవేళ పొరపాటున చంద్ర దర్శనం అయితే వినాయక కథ విని, అక్షతలు వేసుకోవడం వల్ల దోషం తొలగిపోతుంది.

**సామాజిక ఐక్యతకు ప్రతీక**

స్వాతంత్ర్య సంగ్రామ కాలంలో లోకమాన్య బాల్ గంగాధర్ తిలక్ ప్రజలలో దేశభక్తిని, ఐక్యతను పెంపొందించడానికి వీధి వీధినా గణేష్ మండపాలు ఏర్పాటు చేసే సంప్రదాయాన్ని ప్రారంభించారు. నేటికీ ఊరూరా మంటపాలు ఏర్పాటు చేసి, తొమ్మిది లేదా పదకొండు రోజులపాటు భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించడం వల్ల ప్రజల్లో సామాజిక సమరసత, సమైక్యత పెరుగుతున్నాయి.

# వినాయక చవితి పం డుగ విశిష్టత, గోమయ గణపతి మేలు

**-లెక్చరర్ఉమాశేషారావు వైద్య**

**కామారెడ్డి ,సెప్టెంబర్ 13,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

వినాయక చవితి పండు గ కు భారతీయసంస్కృ తిలో ఎంతో విశిష్టమైన స్థానంఉంది.వినాయకుడువిఘ్నాలనుతొలగించే దేవుడిగా, జ్ఞానానికి మరియు వివేకానికి ప్రతీకగాఆరాధించబడుతున్నారని పేర్కొన్నారు. వినాయక చవితి సంద ర్భంగాగణపతినిపూజిం చడం ద్వారాశుభకార్యాలకుశ్రీకారంచుడతామని, విద్యార్థులు వినా యకుడినిఆరాధించడం వల్లవిద్యాభివృద్ధి, జ్ఞానం, ఏకాగ్రతకలుగుతాయని ఆయనవివరించారు. గణపతిపూజలోఉపయో గించే 21 రకాల పత్రాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. ఆయా పత్రాలు ప్రకృతిలోని ఔషధ గుణాలను తెలియజేస్తాయని చెప్పారు. గోమయంతో తయారు చేసిన గణపతి విగ్రహాలకు ప్రత్యేక స్థానం ఉంది. గోమయంలో అనేక సహజ గుణాలు ఉన్నాయని, గోమయ గణపతిని పూజించిన అనంతరం నిమజ్జనం చేయడం వల్ల పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందని వివరించారు. మట్టితో, గోమయంతో తయారు చేసిన విగ్రహాలను ఉపయోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం



అందించాలని సూచించారు. వినాయకుడి వాహనం మూషికం కూడా ఒక ప్రత్యేక సందేశాన్ని అందిస్తుందని ఆయన తెలిపారు. మనిషి తనలోని చంచలత్వాన్ని, అహంకారాన్ని నియంత్రించుకుని జ్ఞానం, వివేకంతో ముందుకు సాగాలని మూషిక వాహనం సూచిస్తుందని వివరించారు. వినాయక విగ్రహాన్ని ప్రకృతిలో లభించే మట్టి, గోమయం వంటి సహజ పదార్థాలతో తయారు చేసి పూజించడం మన సంప్రదాయంలో భాగమని అన్నారు. పూజ అనంతరం నిమజ్జనం చేయడం ద్వారా ప్రకృతి నుంచి వచ్చినది తిరిగి ప్రకృతిలోనే కలుస్తుందనే సందేశం అందుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల పర్యావరణానికి నష్టం కలిగే అవకాశం ఉందని, అందువల్ల ప్రజలు పర్యావరణహిత వినాయక విగ్రహాలను వినియోగించాలని ఉమా శేషారావు వైద్య సూచించారు. వినాయక చవితి సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడంతో పాటు పర్యావరణ పరిరక్షణను కూడా దృష్టిలో ఉంచుకోవాలని ఆయన కోరారు. సంప్రదాయం, ఆధ్యాత్మికతతో పాటు ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వడమే నిజమైన వినాయక చవితి వేడుక.

# గణపతి మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

**-ఎస్సై శ్రీనివాస్ యాదవ్**

పోతంగల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13.

పోతంగల్ మండల కేంద్రంలోని గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై శ్రీనివాస్ యాదవ్ సూచించారు. గణపతి మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు ముందస్తుగా పోలీసుల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. తొమ్మిది రోజుల పాటు గణపతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆయన కోరారు. ఉత్సవాల సందర్భంగా డీజేలకు పూర్తిగా అనుమతి లేదని, నిబంధనలు



ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. అలాగే గణపతి మండపాల వద్ద ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదని, గొడవలు, వివాదాలకు తావులేకుండా నిర్వాహకులు, భక్తులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా గణపతి విగ్రహాల ఊరేగింపు రోజున విద్యుత్ స్తంభాలు, వైర్ల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విగ్రహం విద్యుత్ వైర్లకు తగలకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు అవసరమైన చోట విద్యుత్ వైర్లను మార్చుకునేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. గణపతి ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్సై శ్రీనివాస్ యాదవ్ కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కల్లూరి సంధ్య హన్మాండ్లు ఉప సర్పంచ్ గుడ్ సాబ్ మాజీ సర్పంచ్ వాహిద్ గంధపు బజరంగ్ దత్తు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 10 సంవత్సరాలైనా పూర్తికాని గ్రామపంచాయతీ భవనం

**-శిథిలావస్థలో కొలనూరు గ్రామ పంచాయతీ భవనం. వర్షాలు పడితే విధులకు ఆటంకం**

ఓదెల సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక

ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో పాత గ్రామపంచాయతీ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది వర్షానికి కూలిపోయే పరిస్థితి ఉండడంతో చేసేదేమీ లేక భవనంపై పాలిథిన్ కవర్లు కప్పి పాలన సాగిస్తున్న వైనం. టిఆర్ఎస్ ప్రభుత్వం హయం లోనే దాసరి మనోహర్ రెడ్డి మొదటిసారి ఎమ్మెల్యే గెలిచిన తరుణంలో అప్పటి సర్పంచ్ ఆధ్వర్యంలో 12 లక్షల ఈజీఎస్ నిధులతో మంజూరు చేయించారు ఈ తరుణంలో ఐదు లక్షల నిధులు పూర్తిచేసి బేస్ మీట్ మరియు పిల్లర్లు నిర్మాణం పూర్తి చేశారు మళ్లీ నిర్మాణం చేపట్టేందుకు నిధుల కొరత ఏర్పడిందని ఆరోపణలు ఉన్నాయి అదేవిధంగా మళ్ళీ రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రెండవసారి గెలిచిన సర్పంచి నిధుల కోసం ప్రయత్నాలు చేసిన తరుణంలో సర్పంచ్ పదవి ముగిసే కొద్ది రోజులు ముందు రావడంతో పనులు చేయక నిలిచిపోయిందని ఆరోపణలు అంతేకాకుండా మళ్లీ నిధులు తీసుకువచ్చి నిర్మాణం చేపడతామని ప్రయత్నాలు





చేయడంతో వాస్తు దోషం ఉందని నిర్మాణం నిలిచిపోయిందని ఆరోపణలు ఉన్నాయి ఈ తరుణంలో అప్పటినుండి అధికారులు, గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామానికి కొత్త గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తయితాయో తెలియని పరిస్థితి దాదాపు 10 11 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ పూర్తికాకపోవడం గ్రామస్థుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది కొత్త కొత్త గ్రామపంచాయతీ ఏర్పడ్డ తర్వాత సకల సౌకర్యాలతో అన్ని అంగులాలతో గ్రామపంచాయతీ భవనాలు రూపుదిద్దుకొని పాలన సాగిస్తుంటే కొలనూరు గ్రామంలో మాత్రం కూలిపోయే పరిస్థితి వచ్చిన దీన్ని పట్టించుకునే నాథుడ లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . నిధుల కొరత ఏర్పడి పధ్యలోనే నిలిచిపోవడంతో కొత్త భవనం ప్రజలకు అందుబాటులోకి రాలేదు. దీంతో గ్రామపంచాయతీ సేవలు సక్రమంగా అందడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు కాలయాపన చేసిందని అదేవిధంగా ఈ ప్రభుత్వం కూడా గడిచిన మూడు సంవత్సరాలు కాలయాపనే చేస్తూ వచ్చిందని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ విజయ రమణారావు వెంటకే స్పందించి నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

## మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో ఎస్సై సనత్ కుమార్

ఓదెల సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక

సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ పురస్కరించుకొని ఆదివారం పూతల గ్రామంలో ఉచిత మట్టి వినాయకులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్సై సనత్ రెడ్డి హాజరై మట్టి వినాయకులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎస్సై సనత్ రెడ్డి మాట్లాడుతూ గణపతి నవరాత్రులు పురస్కరించుకొని సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు మట్టి గణపతి పంపిణీ కార్యక్రమం చేయడం చాలా సంతోషకరమని ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు అదేవిధంగా సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న అనేక సేవలు అభినందనీయమని కొనియాడారు మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓదెల మండలంలో ..ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయకుల బదులు మట్టి వినాయకులను సాధ్యమైనంత



ఎత్తు తగ్గించి వాడడం, ప్లాస్టిక్ గ్లాసులు ,బాటిల్స్ బదులు స్టీలు గ్లాసులు వాడడం,ప్లాస్టిక్ కోటెడ్ విస్తార్ల బదులు అరటి,మోదుగు ఆకు విస్తార్లు, స్టీలు ప్లేట్లు వాడడం,డీజే సౌండ్స్, బాణాసంచా నివారిస్తూ, తక్కువ ధ్వనితో భజనలు చేయడం, భక్తులు పూజా సామగ్రి తెచ్చుటకు ప్లాస్టిక్ సింగిల్ యూజ్డ్ కవర్లు వాడకుండా, స్టీలు, వెదురు బుట్టలు వాడుతూ మండపాలు పర్యావరణ హితంగా, పరిశుభ్రత పాటిస్తూ ఉన్న మండపాల నిర్వాహకులకు సదాశయ ఫౌండేషన్ ద్వారా అతిథులచే సత్కరించే నిర్ణయం చాలా మంచి విషయమని వారన్నారు. కావున ఓదెల మండలం భక్తులు, మండపాల నిర్వాహకులు ప్రతి సంవత్సరం సదాశయ ఫౌండేషన్ కు సహకరిస్తున్న విధంగా, ఈ వినాయక చవితి పండగ కూడా పర్యావరణ హితంగా జరిపి, ఓదెల మండలం ఇతర మండలాలకు ఆదర్శంగా నిలుచుటకు సహకరించాలని డాక్టర్ భీష్మాచారి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓదెల మండలం ప్రతినిధులు క్యాతం మల్లేశం, డాక్టర్ వేణు, క్యాతం వెంకటేశ్వర్లు, డాక్టర్ వెంకటేశ్వర్లు, అల్లం సతీష్ .మేరుగు సారంగం, సంతోష్, తుమ్మ మధుకర్ నవీన్, కానుగంటి శంకరయ్య. బ్రాహ్మణపెల్లి రవీంద్ర చారి దేవకి పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల ప్రతిష్ఠ

రాయికల్ మండల్, తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 13.

వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలనే ఉద్దేశంతో రామాజీపేట గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ఐలేని కృష్ణారెడ్డి మట్టి గణపతులను గ్రామ ప్రజలకు వితరణ చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో వినాయక విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ) అధికంగా వినియోగించడం వల్ల చెరువులు, కుంటలు కలుషితమవుతున్నాయని అన్నారు. దీంతో నీటి వనరులతోపాటు పరిసరాలు, పంట పొలాలు కలుషితమై ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు.పీఓపీ విగ్రహాల వినియోగాన్ని తగ్గించి, మట్టి గణపతులను ప్రతిష్ఠించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్‌రెడ్డి, మాజీ సర్పంచ్



వాసరి రవి, ఆలయ కమిటీ చైర్మన్ కోల రాజు, వార్డు సభ్యులు విష్ణు, తిరుపతిరెడ్డి, నాయకులు బీమారెడ్డి, ఐలేని రాజు, ఏనుగంటి రాజు, సుకిత్, మల్లారెడ్డి, రాజేందర్, మహేందర్, బాలల సంక్షేమ సంఘం సభ్యులు మేదాంశ్‌రెడ్డి, హిమాన్స్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి బెల్ట్ ఎగ్జామ్‌లో కుర్తివాడ విద్యార్థుల ప్రతిభ



పాపన్నపేట, సెప్టెంబర్ 13: (తెలంగాణ పత్రిక)

నర్సాపూర్ పట్టణంలో రెంజుకి షాటోకన్ స్పోర్ట్స్ కరాటే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాస్థాయి కరాటే బెల్ట్ ఎగ్జామ్ నిర్వహించారు. ఈ పరీక్షకు చీఫ్ ఎగ్జామినర్‌గా సంస్థ వ్యవస్థాపకులు, సీనియర్ కరాటే మాస్టర్ నగేష్ వ్యవహరించగా, అబ్జర్వర్లుగా మాస్టర్లు అశోక్, సత్యనారాయణ పాల్గొన్నారు. వివిధ మండలాల నుంచి సుమారు 80 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షలో కుర్తివాడకు చెందిన 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కరాటే మాస్టర్ మణివన్నన్ తెలిపారు. కార్యక్రమంలో ప్రసన్న, శ్రీశైలం మాస్టర్లు, బ్లాక్ బెల్ట్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలం లో మొదలైన పండుగ శోభ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13



విఘ్నాలను దూరం చేసే వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుండి ప్రారంభం కానున్నాయి వినాయక చవితి పురుష్కరించుకొని హైదరాబాద్ కామారెడ్డి సిద్దిపేట సిరిసిల్ల తో పాటు ఇతర ప్రాంతాలలో వినాయక విగ్రహాలను భక్తులు కొనుగోలు చేసి మండపాలకు తరలిస్తున్నారు వీటితోపాటు ఇంటిలో పూజ చేసుకోవడానికి చిన్న గణనాథుల కొనుగోలు దారులతో మార్కెట్లు సందడిగా మారాయి విగ్రహాల కొనుగోళ్ళతో ప్రధాన కూడలిలో జనసంద్రంతో రద్దీగా కనబడింది.

# ఉచితంగామట్టి వినాయక విగ్రహాల పంపిణీ



కామారెడ్డి, సెప్టెంబర్ 13, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోనిఅభయాంజనేయ స్వామి అశోక్ నగర్ సంఘం కామారెడ్డి గల్లి ఆర్యవైశ్య అధ్యక్షులు శ్రీ విశ్వనాదూల మహేష్ గుప్తా అధ్యక్షతన ఆదివారం మట్టి వినాయకులను ఉచితంగా అశోక్ నగర్ కాలనీ కామారెడ్డి పట్టణ ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది ఇది గత 15 సంవత్సరాలుగా ఉచిత మట్టి గణపతులను విశ్వనాథుల మహేష్ గుప్తా ఇవ్వడం జరుగుతున్నది. మట్టి వినాయకుల వలన పర్యావరణ కాలుష్యాన్ని జల కాలుష్యం నివారించినవాళ్లం అవుతాం. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుల పూజ

**- భారత్ గ్యాస్ డీలర్ శ్రీనివాస్**

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 13,( తెలంగాణ పత్రిక )



పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ఎస్వీఎస్ భారత్ గ్యాస్ డీలర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు .మండల కేంద్రంలో ఎస్వీఎస్ భారత్ గ్యాస్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మామిడి రాజు, ఉప సర్పంచ్ మూగు నాగరాజు, వార్డు సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా డీలర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాల వల్ల చెరువులు, కుంటలు కలుషితమవుతున్నాయని, మట్టి విగ్రహాలను పూజించడం వల్ల జల కాలుష్యాన్ని నివారించవచ్చని అన్నారు. భక్తితో పాటు పర్యావరణ బాధ్యతను కూడా పాటించాలని కోరారు.

## అనురాధ అంత్యక్రియల్లో మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మాదేవేందర్ రెడ్డి

-కుటుంబ సభ్యులకు పరామర్శ.. మనో ధైర్యం..



పాపన్నపేట, సెప్టెంబర్ 13:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండలం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ గౌడ్ సతీమణి అనురాధ అంత్యక్రియలు పాపన్నపేటలో నిర్వహించగా మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ అంతిమ యాత్రలో మాజీ జెడ్పిటిసీ, సీనియర్ నాయకులు మినుపూర్ బాలాగౌడ్, టిఆర్ఎస్ యువజన నాయకుడు చంద్రం బాబా గౌడ్, ఏడుపాయల మాజీ చైర్మన్ లు పట్లోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, సాతెల్లి బాలాగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, పాపన్నపేట పావని నరేందర్ గౌడ్, మాజీ సర్పంచులు గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి, తాజా సర్పంచ్ సాయిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆంతోని, అనిల్ రెడ్డి, దుర్గయ్య, శ్రీనివాస్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల సూచన మేరకే ఉత్సవాలు నిర్వహించుకోవాలి ఎస్సై సనత్ సనత్ రెడ్డి

ఓదెల సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక




పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో నేటి నుండి నిర్వహించబోయే గణేష్ నవరాత్రుల ఉత్సవాలను ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసుల సూచన మేరకే ఉత్సవాలు నిర్వహించుకోవాలని అదేవిధంగా ప్రతి ఉత్సవ కమిటీ సభ్యులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని పూర్తి వివరాలు వినాయకుడి ఎత్తు స్థలం ఊరు వాడ పై విషయాలను ఆన్లైన్లో నమోదు చేసుకొని పోలీసులకు తెలియపరచాలని సూచించారు అదేవిధంగా వివాదాస్పద స్థలాల్లో కానీ రహదారులకు అడ్డంగా గాని మండపాలు వెయ్యరాదని ప్రతి మండపానికి అధికారుల అనుమతి లేకుండా అనాధికారికంగా విద్యుత్ కాంతులను లేకుండా నాణ్యమైన వైర్లతో కనెక్షన్లు పొంది సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల పర్యవేక్షణలో పనులు పూర్తి చేయాలని అన్నారు అదేవిధంగా అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారణ చేపట్టాలని ప్రతి మండపం దగ్గర డ్రమ్ములలో నీరు మూడు బ్యాగుల ఇసుక తప్పనిసరిగా ఉంచుకోవాలని తెలియజేశారు అదేవిధంగా ప్రతి మండపం దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మండపాల వద్ద అధిక సౌండ్ మద్యం సేవించడం కానీ పేకాట పందాలు వేయడం చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## అక్రమ ఇసుక వాహనం పట్టివేత

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13.



పోతంగల్ మండలంలోని గ్రామ శివారులో కోటగిరి పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఎదురుగా వస్తున్న బులోరా వాహనం తనిఖీ చేయగా ఇసుక ఉండడంతో ఎలాంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకపోవడంతో వాహనాన్ని కోటగిరి పోలీసుస్టేషన్ కు తరలించి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక తరలించినచో ట్రాక్టర్ యజమానులపై డ్రైవర్ల పై కట్టిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## జాతీయ స్థాయి యోగ పోటీలకు సైమా అకాడమీ క్రీడాకారిణిగా వైష్ణవి ఎంపిక

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13



తెలంగాణ రాష్ట్ర యోగ అసోసియేషన్ ఆధ్వర్యం లో జరిగిన యోగ పోటీలలో గంభీరావుపేట్ మండలానికి చెందిన సైమా అకాడమీ క్రీడాకారులు 5గురు పాల్గొని 8-10 వయస్సు విభాగం లో డి. వైష్ణవి వెండి పథకం సాధించి వచ్చే నెల అక్టోబర్ లో జైపూర్ లో జరిగే జాతీయ స్థాయి యోగ పోటీలకు ఎంపిక అయిందని సైమా అకాడమీ యోగ కోచ్ దేవయ్య సైమా అకాడమీ కోచ్ విక్రం తెలిపారు. క్రీడాకారుల వివరాలు. 8-10 వయస్సు గర్ల్స్ విభాగం లో 1) డి. వైష్ణవి వెండి పథకం రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపిక అయిన క్రీడాకారిణిని డి వై ఎస్ ఒ అజ్మీరా రాందాస్, గంభీరావుపేట యునాని డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ కుమార్, యోగ కోచ్ దేవయ్య, ఉష సెక్రటరీ విక్రం పిఈటి మండల కన్వీనర్ బాను మార్నింగ్ వాకార్స్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు

# 450 మందికి పైగా ఉచిత వైద్య పరీక్షలు







-రాజగోపాలపేటలో హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం
-యశోదా హాస్పిటల్స్ సహకారం
-పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు

నంగునూరు, సెప్టెంబర్ 13(తెలంగాణ పత్రిక):

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేటలో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో యశోదా హాస్పిటల్స్, సోమాజిగూడ సహకారంతో ఈ వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరానికి రాజగోపాలపేటతో పాటు పరిసర ప్రాంతాల నుంచి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. 450 మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితులను వైద్యులు పరిశీలించారు. వివిధ అనారోగ్య సమస్యలపై ప్రజలకు వైద్యులు సూచనలు, సలహాలు అందించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.

**ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు**

ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, అనారోగ్య లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా వయస్సు పెరిగే కొద్దీ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. దీని ద్వారా అనారోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స పొందవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించ వచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు.

**ప్రజారోగ్యమే ప్రధాన లక్ష్యం**

"ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంపై అవగాహన, అవసరం అయినప్పుడు వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించాం" అని హెల్పింగ్ హ్యాండ్స్ నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజలకు ఉపయోగపడే సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.

**గ్రామ పెద్దలు, యువత సహకారం**

శిబిరం విజయవంతం కావడంలో గ్రామ పెద్దలు, నాయకులు, యువత కీలక పాత్ర పోషించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి చెర్ల వాణి రాధాకృష్ణ, బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి కాటం శివ, ఎస్సై వివేక్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ యువకులు సుధగోని శ్రావణ్ గౌడ్, కస్తూరిపల్లి రమేశ్, నాంపల్లి శ్రీకాంత్, గోవిందారం సాయి, తత్తరి రాజు, గోవిందారం మనోహర్, తత్తరి శ్యామ్, హరీశ్, గోవిందారం నరేశ్, పెంటం మహేశ్, సుధగోని చందు, గోవిందారం రాజు తదితరులు శిబిరం నిర్వహణలో తమవంతు సహకారం అందించారు.

**నిర్వాహకులకు అభినందనలు**

ఉచిత వైద్య శిబిరం ద్వారా తమకు వైద్య సేవలు అందించిన యశోదా హాస్పిటల్స్ వైద్యులు, సిబ్బంది, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు, గ్రామ యువతకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలను భవిష్యత్తులోనూ నిర్వహించాలని వారు కోరారు. గ్రామీణ ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయడమే కాకుండా.. ఆరోగ్యంపై అవగాహన పెంచడంలో ఈ మెగా ఉచిత వైద్య శిబిరం ఆదర్శంగా నిలిచింది.

# మట్టి వినాయకుడితోనే పర్యావరణ పరిరక్షణ

-తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజించి గంగాజలంలో నిమజ్జనం చేయడం మన సంప్రదాయం
-బలరాం యాదవ్ కొండాపూర్, శ్రీరాంనగర్

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబరు 13,( తెలంగాణ పత్రిక )




పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బలరాం యాదవ్ పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం కొండాపూర్ శ్రీరాంనగర్‌లో వినాయక చవితి సందర్భంగా ఆయన మట్టి వినాయకుడిని భక్తిశ్రద్ధ లతో ప్రతిష్ఠించి తొమ్మిది రోజుల పాటు పూజించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా గంగాజలంలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా బలరాం యాదవ్ మాట్లాడుతూ.. గతంలో మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి నిష్ఠగా పూజించడం మన సంప్రదాయంలో భాగమని అన్నారు. అయితే ప్రస్తుత కాలంలో చాలా మంది మట్టి విగ్రహాలకు బదులుగా పర్యావరణానికి హాని కలిగించే ఇతర విగ్రహాలను వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమవుతున్నాయని, దీనివల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. పర్యావరణాన్ని కాపాడితేనే భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు ను అందించగలమని ఆయన అన్నారు. ప్రతి కుటుంబం మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు తన వంతు సహకారం అందించాలని కోరారు. అనంతరం బలరాం యాదవ్ తన వంతు కృషిగా 'ఎకో ఫ్రెండ్లీ గణేష్' కార్యక్రమాన్ని నిర్వహించి చిన్నారులకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. పర్యావరణ పరిరక్షణపై చిన్నారుల్లో అవగాహన కల్పించడమే కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ బలరాం యాదవ్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు..

# ఆదివాసిల ఆత్మ ఘోష మహాధర్నాను జయప్రదం చేయండి

-GSP రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. పూనెం సాయి

వెంకటాపురం.( నూగురు) సెప్టెంబర్. 13. తెలంగాణ పత్రిక ::



ఆదివారం. వెంకటాపురం మండల ఆర్&ఎంబి గెస్ట్ హౌస్ ఆవరణంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం +ూా ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో +ూా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి. మాట్లాడుతూ ూు జాబితా నుండి లంబాడీలను తొలగించాలని ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని 18 న హైదరాబాదు ఇందిరా పార్కులోజరిగే ఆదివాసిల ఆత్మఘోష మహాధర్నను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 5వ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టాన్ని అమలుకై అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు ప్రక్క రాష్ట్రాలలో లంబాడీలు ఓసి బీసీలుగా చలామణి అవుతుంటే తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఎస్టీలుగా ఎలా చలామణి అవుతారని ఆయన ప్రశ్నించారు 1970 సంవత్సరంలో ఓటు బ్యాంకు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చారని తెలంగాణ రాష్ట్రంలో లంబాడీల ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని ఒక ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని అమలు చేసి ఆదివాసీల భూములకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో తాటి రాజేష్ భీమయ్య లక్ష్మయ్య రమేష్ సుక్కయ్య తదితరులు పాల్గొన్నారు

# విఘ్ననాయకుడి పండుగను భక్తితో జరుపుకోవాలి

-భారతీయ రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 13



విఘ్ననాయకుడి కృపతో విఘ్నాలన్ని తొలగి, అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని బారస రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ఆకాంక్షించారు.జిల్లాలో ప్రజలందరూ ఈ పండుగను సంతోషంగా, భక్తితో జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా భారతీయ రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...గణేష్ ఆశీర్వాదాలతో జిల్లాలో ప్రతి ఒక్కరికి సుఖ సంతోషాలు, శాంతి, ఆర్థిక స్థితి మెరుగుపడాలని ఆకాంక్షించారు. పర్యావరణ రక్షణ కోసం మట్టి గణేష్ విగ్రహాలను వినియోగించుకోవాలని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను నిషేధించి, నీటి కాలుష్యం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంతాల్లోనే నిమజ్జనం చేయాలని ప్రజలకు తెలిపారు. ప్రజలందరూ ఐకమత్యంతో, ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కంఠారెడ్డి తిరుపతి రెడ్డి తెలిపారు.

# గణేష్ ఉత్సవాలు -- భక్తితో జరుపుకుందాం, బాధ్యతతో నిర్వహిద్దాం

వెంకటాపురం.( నూగురు) సెప్టెంబర్. 13. తెలంగాణ పత్రిక

వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించాలని లివెంకటాపురం సి.ఐ. ముత్యం రమేష్.. గణేష్ మండపాల నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా సి.ఐ వెంకటాపురం. ముత్యం రమేష్. మాట్లాడుతూ గణేష్ మండపాల ఏర్పాటు మరియు ఉత్సవాల నిర్వహణకు సంబంధించి నిర్వాహకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని, ప్రజలకు మరియు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. మండపాల నిర్వాహకులు పాటించాల్సిన కొన్ని ముఖ్య సూచనలు ఇవ్వడం జరిగింది. గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధిత అధికారుల నుండి అవసరమైన అనుమతులు తప్పనిసరిగా పొందాలి. గణేష్ ఉత్సవాలు నిర్వహించదలచిన ప్రతి నిర్వాహకుడు ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం తెలంగాణ పోలీస్ అధికారిక లింక్:



సంప్రదించండి మండపాల ఏర్పాటు సమయంలో ప్రజల రాకపోకలకు, వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మండపాల వద్ద భద్రతా చర్యలు పాటిస్తూ, నిర్వాహకులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. విద్యుత్ వైరింగ్, విద్యుత్ కనెక్షన్ల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరగకుండా భద్రతా ప్రమాణాలు పాటించాలి. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎటువంటి చర్యలకు పాల్పడకూడదు.

**డీజేలకు అనుమతి లేదులి**

గణేష్ ఉత్సవాల సందర్భంగా డీజే నిర్వహణకు ఎలాంటి అనుమతి లేదని సి.ఐ. ముత్యం రమేష్. స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించి డీజేలు నిర్వహించడం, అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బంది కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్సవాల నిర్వహణలో యువత, నిర్వాహకులు మరియు భక్తులు సంయమనం పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

**పోలీసుల విజ్ఞప్తి**

భక్తితో వినాయకుడిని ఆరాధిద్దాం -- బాధ్యతతో ఉత్సవాలను నిర్వహిద్దాం. ప్రజలకు ఇబ్బంది కలగకుండా, శాంతిభద్రతలకు విఘాతం లేకుండా గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిద్దాం. సమావేశంలో వెంకటాపురం ఎస్ఐ. కే తిరుపతి రావు. సిబ్బంది గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఓటు భవిష్యత్తును నిర్ణయించే శక్తివంతమైన ఆయుధం.. కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్

**-ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి బలం**
**-అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునేలా కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలి**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబరు 13

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ దత్త సాయి గార్డెన్ నందు టిపిసిసి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఓటు అనేది కేవలం హక్కు మాత్రమే కాదు.. ప్రజాస్వామ్య భవిష్యత్తును నిర్ణయించే శక్తివంతమైన ఆయుధం అని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు,



కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు, తప్పుడు ప్రచారాలకు లోనుకాకుండా ప్రతి ఓటరు స్వేచ్ఛగా తన నిర్ణయాన్ని తీసుకుని ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత, మహిళలు, మొదటిసారి ఓటు హక్కు పొందిన వారు ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని కోరారు "మన ఓటు.. మన హక్కు.. మన భవిష్యత్తుకు బాట" అనే నినాదంతో ప్రతి ఇంటికీ ఓటు హక్కు ప్రాధాన్యతను తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు నాయకులు దిశానిర్దేశం చేశారు



ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే ప్రతి ఓటు కీలకమని, అందువల్ల అర్హత కలిగిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని నాయకులు కోరారు ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మాజీ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు హాజరయ్యారు వారితో పాటు మండల పట్టణ కార్యవర్గ సభ్యులు వివిధ హోదాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ ప్రజలకు తాగునీరు అందించడమే మా లక్ష్యం.. సర్పంచ్ మల్లుగారి పద్మ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని 9 15 16 వార్డులల్లో ప్రజల అవసరాల కోసం 5 లక్షలతో బోర్ మోటర్లు సర్పంచ్ మల్లుగారి పద్మ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు సర్పంచ్ మాట్లాడుతూ 2 బోర్లు బీసీ కాలనీలో 1 బోరు మైనార్టీ కాలనీలో తాగునీటి కొరత ఉన్నందున నూతనంగా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు గ్రామ ప్రజల తాగునీటి సమస్యను తెలుసుకొని అడగగానే తాగునీటి సౌకర్యం మెరుగు పరిచేందుకు సహకారం అందించిన రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా



హుస్సేన్ కలెక్టర్ కు జిల్లా ఇరిగేషన్ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి



వార్డు సభ్యులు అక్కపెల్లి శిరీష సాధకా వేగం వీరబోయిన నరేష్ తోపాటు ఆయా వార్డుల ప్రజలు పాల్గొన్నారు

# కొలువు దీరనున్న గణనాథుడు








**-ముస్తాబైన మండపాలు, ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు,**
**-జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్న పోలీసులు**

తానూర్:13సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై షేక్ జుబేర్ సూచిస్తున్నారు. మండపాల్లో నిబంధనలు పాటించాలని ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ మేరకు ఇప్పటికే మండపాల నిర్వాహకులకు అవగాహన కల్పించారు. వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించేందుకు అనుమతులు తీసుకోవాలని సూచించారు. వినాయక చవితి నేపథ్యంలో పలువురు పోలీసులు అధికారులు ప్రజలకు సూచనలు చేశారు. వినాయక చవితి ఘనంగా జరుపుకోవడానికి మండలంలోని ప్రజలు సిద్ధమయ్యారు సోమవారం మండపాల్లో గణనాథులను ప్రతిష్టించున్నారు. నవరాత్రుల్లో పాటు భక్తిశ్రద్ధలతో గణపయ్యకు పూజలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు ఈమేరకు ఇప్పటికే మండపాలను ముస్తాబు చేశారు.

**భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి: ఎస్సై షేక్ జుబేర్**

వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని. రాత్రి 10 గంటల తర్వాత మైక్ సౌండ్లు ఆపేయాలి నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటాం. అలాగే మండపంలో సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేసుకోవాలని మండపంలో ఇద్దరు వ్యక్తులు రాత్రి కాపలా ఉండాలని సూచించారు మండలంలోని గణేష్ ఉత్సవాల కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశాం నిమజ్జనోత్సవానికి సంబంధించి ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం

## ఆయిమాత కృపా కటాక్షాలు భక్తులందరిపై ఉండాలి

**-ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13:

ఆయిమాత అమ్మవారి కృపా కటాక్షాలు భక్తులందరిపై ఉండాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆకాంక్షించారు. సుభాష్‌నగర్ డివిజన్‌లోని అయిమాత దేవాలయంలో సిర్వీ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిమాత అమ్మవారి 611వ జయంతి, దేవాలయ 23వ వార్షికోత్సవ వేడుకలకు ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సిర్వీ సమాజ్ సంపూర్ణ మద్దతుతో తనను భారీ మెజార్టీతో గెలిపించిన సమాజ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమాజ అభివృద్ధికి, సభ్యులకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.అనంతరం సిర్వీ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిర్వీ సమాజ్ అధ్యక్షుడు రావత్ రాంజీ బర్ఫా, ఉపాధ్యక్షులు సోహన్‌లాల్‌జీ పరిహార్, దుర్గా రాంజీ ములేవా, కార్యదర్శి ప్రేమ్ పావార్, జాయింట్ సెక్రటరీ మంగల్ పావార్, కోశాధికారి పవర్‌లాల్ ఖగ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, సమాజ్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం



ముధోల్:13సెప్టెంబర్(తెలంగాణ పత్రిక )

మండల కేంద్రమైన ముధోల్‌కు చెందిన భూమన్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సందర్భంగా తోటి మిత్రులు ఆదివారం ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా భూమన్నను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినంచి మాట్లా డారు.విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందిస్తూ, విద్యారంగంలో భూమన్న చేసిన సేవలకు గుర్తింపుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయు డిగా ఎంపిక కావడం ముధో ల్ ప్రాంతానికే గర్వకారణమ న్నారు. ఉపాధ్యాయ వృత్తికి ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొ న్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల అభ్యున్న తికి కృషి చేయాలని ఆకాం క్షించారు.ఈ సన్మాన కార్యక్ర మంలో బి. పోతన్న యాద వ్, నాగేష్, ఉమేష్, శంకు పటేల్, సాయన్న, ఫారూక్, శంకర్, పి. రాజు తదిత రులు పాల్గొన్నారు.

## పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి



పాపన్నపేట, సెప్టెంబర్ 13:(తెలంగాణ పత్రిక)

విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. 1999 సెప్టెంబర్ 13న పాపన్నపేట పోలీస్ స్టేషన్ పై జరిగిన నక్సల్స్ దాడిలో అమరులైన పోలీసులను స్మరిస్తూ ఆదివారం ఠాణాలో ఉన్న అమరుల స్థూపానికి నివాళులు అర్పించారు.నాటి దాడిలో అమరులైన హెడ్ కానిస్టేబుల్ రఘునందన్, కానిస్టేబుళ్లు అబిద్ హుస్సేన్, ప్రసాద్, నర్సింలు, రాంచందర్ లు వీర మరణం పొందారు.ఈ మేరకు



వారిని స్మరించుకుని ఆదివారం వారి కుటుంబీకులకు ఠాణాలో సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...విధి నిర్వహణలో అమరులైన పోలీసుల సేవలు మరువలేనివన్నారు.నాటి ఘటనలో ఐదుగురు పోలీసులు అమరులు కావడం చాలా బాధాకరమన్నారు.కార్యక్రమంలో ఏఎస్సై తుక్కయ్య, కానిస్టేబుళ్లు అనిల్, నాగలక్ష్మీ, తదితరులు ఉన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

# సర్పంచుల సమస్యలు పరిష్కరించాలంటూ సీతక్కకు వినతి

**-సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి లోపల్లి శ్రీనివాసరావు**



కామారెడ్డి ,సెప్టెంబర్ 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి )

గ్రామాల్లో సర్పంచులు ఎదుర్కొంటున్న ఆర్థిక, పరిపాలనా సమస్యలను తక్షణమే పరిష్కరించి గ్రామాల అభివృద్ధికి ఆటంకాలు లేకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కకు సర్పంచుల సమస్యలపై సర్పంచ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామ సర్పంచ్ లోపలి శ్రీనివాసరావు వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి కారణంగా అభివృద్ధి పనులకు కలుగుతున్న ఇబ్బందులపై సంఘం ప్రతినిధులు చర్చించారు.

# మార్కెట్లకు పండుగ శోభ



తానూర్:13సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

విఘ్నాలను దూరం చేసే వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సోమవారం వినాయక చవితి పురుష్కరించుకొని ముధోల్ నియోజకవర్గంలో ని భైంసా ,తానూర్, ముధోల్,లో తదితర ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను భక్తులు కొనుగోలు చేసి మండపాలకు తరలిస్తున్నారు.కాగ కొనుగోలు దారులతో మార్కెట్లు సందడిగా మారాయి.విగ్రహాల కొనుగోళ్ళతో పాటు మామిడి పత్రి టేకు తదితర 21 రకాల ఆకులతో పాటు కూరగాయలు, పండ్లకు, ఫుల్ డిమాండ్ ఏర్పడింది.

## గణేష్ పండుగను సంతోషంగా,భక్తితో జరుపుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్**

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 13



విఘ్నేశ్వరుని కృపతో విఘ్నాలన్ని తొలగి, అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు జిల్లాలో ప్రజలందరూ ఈ పండుగను సంతోషంగా, భక్తితో జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ... గణపతి ఆశీర్వాదాలతో జిల్లాలో ప్రతి ఒక్కరికి సుఖ సంతోషాలు, శాంతి, ఆర్థిక స్థితి మెరుగుపడాలని ఆకాంక్షించారు. పర్యావరణ రక్షణ కోసం మట్టి గణేష్ విగ్రహాలను వినియోగించుకోవాలని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను నిషేధించి, నీటి కాలుష్యం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం సమయంలో స్వచ్ఛత, క్రమశిక్షణ పాటించాలని, ప్రభుత్వానికి సహకరించాలని ప్రజలను కోరారు. నిమజ్జనానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంతాల్లోనే నిమజ్జనం చేయాలని ప్రజలకు తెలిపారు. ప్రజలందరూ ఐకమత్యంతో, ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## కోటగిరి ఎత్తోండ లో మట్టి గణపతుల పంపిణీ

**-నేడు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో**

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13.

కోటగిరి మండల కేంద్రంలో ఎత్తోండలో సోమవారం బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నట్లు బి.ఆర్.ఎస్ మండల పార్టీ నాయకులు తెల్ల రవికుమార్ మోరే కిషన్ తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు మండల కేంద్రంలోని పెద్ద బజారులో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందన్నారు.ఎత్తోండ, ఎత్తోండ క్యాంప్ లలో స్థానిక నేతల ఆధ్వర్యంలో మట్టి గణపతి ల పంపిణీ కొనసాగుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మోరల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మట్టి గణపతి లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మట్టి గణపతులను పూజించే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. మట్టి గణపతులు అవసరం ఉన్నవారు ఉదయం పెద్ద బజారుకు వచ్చి ఉచితంగా మట్టి గణపతులను తీసుకుని వెళ్ళవలెనని గ్రామ ప్రజలకు కోరారు.

# కష్టముఎవరిదో.......?లాభం ఎవరికో.......? మెదక్ భారసా పార్టీలో చర్చలు

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 13 సెప్టెంబర్




కష్టముఎవరిదో.......?లాభం ఎవరికో.......? అని మెదక్ భారసా పార్టీలో జోరుగా చర్చలు సాగుతున్నయ్.సాదరణముగ అదికారంలో ఉన్న పార్టీ యొక్క లోపాలని, తప్పిదాలను ప్రతిపక్ష పార్టీలు తమ తమ అస్త్రాలుగా వాడుతూ.. అధికారపక్షం లో ఉన్న ఎమ్మెల్యే లను మంత్రులను ఎద్దేవా చేస్తుంటారు. అవకాశాన్ని బట్టి ముఖ్యమంత్రి ని ప్రసారమధ్యమాలా ద్వార నిలదిస్తు ప్రజల మెప్పు పొంది వచ్చే ఎన్నికలలో లబ్ది పొందటానికి ప్రయాత్నిస్తారు.ప్రస్తుతము అధికారములో నున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికలప్పుడు ఇచ్చిన ఎవైన నేరవేరని హమీల మీద ఈ మధ్యలో పోరాడుతున్నారు. గతములో అధికారములో ఉండీ ఎన్నికలలో ఓటమి పాలైనా నాయకులు ప్రజలలో

**మెప్పు సంపాదించు కోవడానికి**

తాము అందరు ఒకే త్రాటిపై ఉన్నట్టు ప్రజలలో చూపడానికి నానా తంటాలు పడుతూ లోలోపల ఎవరి క్యాడర్ వాల్లు మెయింటెయిన్ చేస్తున్నారు.కానీ పైకి మాత్రమే మేకపోతు గాంభీర్యం చూపుతు ప్రభుత్వాన్ని ఎండగట్టే ప్రయత్నం చేస్తున్నారు.గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి వ్యత్యాసాలు చూపుతు ప్రజల్లో మమేకం కావడానికి ఆ పార్టీలోని అందరు నాయకులు “కలిసి కట్టుగా” ప్రయత్నిస్తున్నారు. కాని ముమ్ముందు వచ్చే ఎన్నికల్లో పార్టీ టిక్కెట్ ఎవరికీ ఇస్తుందో అని లోలోపల గుబులు తోనే పనిచేస్తున్నారు.మెదక్ నియోజకవర్గం నుంచీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేయడనికి ప్రస్తుతం అయిదారుగురు సిద్దముగా ఉన్నా ఎన్నికల సమయం నాటికి ఈ సంఖ్య పెరిగే అవకాశం లేకపోలేదు. బారస పార్టీ అధిష్టానం ఆశిస్సులు తమకే ఉన్నాయంటూ చోటా నాయకుల దగ్గర చెప్పుకుంటున్నారు.గతములో ఆ పార్టీ నుండీ పనిచేసిన ఎమ్మెల్యే గురించీ ప్రస్తావిస్తు వారికి పార్టీ టికెట్ ఎందుకివ్వదు అనే కారణాలను తనకు ఇవ్వడానికి గల అవకాశాలను ఒక స్క్రిప్ట్ తో చోట నాయకుల ద్వార కార్యకర్తలకు ప్రచారం చేసుకుంటు ఎమ్మెల్యే అయిపోయినంత కలరింగు ఇస్తున్నారు.గతములో ఎమ్మెల్యేగా పనీ చెసి ప్రజలకు అన్నీ వర్గాల వారికి ఎంతో కొంత మేలు చేసి తృటిలో ఓటమి పాలైనా తాజా మాజీ ఎమ్మెల్యే గురించీ సొంత పార్టీలో నే కష్టముఎవరిదో.......?లాభం ఎవరికో.......? అని గుసగుసలు వినిపిస్తున్నాయి.

# ఇంట్లో ఏర్పాటు చేసే వినా యకుడి ప్రతిమ ఎంత సైజులో ఉండాలి

**-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య**

కామారెడ్డి, సెప్టెంబర్ 13,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఇంట్లో ఏర్పాటు చేసే వినా యకుడి ప్రతిమ ఎంత సైజులో ఉండాలి.ఆ విగ్రహాన్ని నిమజ్జ నం చేయకుండా అలానే ఉం చవచ్చునా? మామూలుగా పూజ చేసేటప్పుడు కూడా అరచేతి పరిమాణంలో ఉండా లా? లేక వ్రతకల్పం వరకేనా? వరసిద్ధి వినాయక వ్రతానికి ప్రతిమ ప్రధానంగా మట్టితో చేసి ఉండాలి.కల్పాలలో మ ట్టితోగానీ, వెండితోగానీ, బంగారంతో గానీ అని వ్రాసి ఉన్న ది.ధాతువులతో చేసిన విగ్ర హాలకు నిమజ్జనం లేదు. మ ళ్ళీ వాటిని పూజకు వాడుకో వచ్చు. కానీ మట్టితో చేసిన ప్రతిమను పూజ అయిన తర్వాత నిమజ్జనం చేసి తీరాలి అని శాస్త్రం చెప్తున్నది. ఈ భాద్రపద శుద్ధ చవితికి చేసే ప్రతిమ మాత్రం మట్టితోనే చే యాలి.అందుకే కృత్వా మహీమయిాం మూర్తిం’ అని శాస్త్రంలో చెప్పారు. దీనినే పార్థివ మూర్తి అంటారు.శివు ని అర్చనలో కూడా పార్థివ లింగార్చనచేస్తారు.ఆలింగాలను పూజానంతరం నిమజ్జనం చేస్తాం.అదేవిధంగా గణపతిని కూడా పార్థివ మూర్తిని చేయా లి. ఆ మట్టికూడా నీటిలో కర గగలిగే లక్షణం కలిగి ఉండాలి. పార్థివ గణపతిని పూజించి మ ళ్ళీ దానిని జలతత్వంలో నిమ జ్జనంచేయాలి.ఇదియోగపరంగా స్థూల తత్వాన్ని సూక్ష్మ త త్వంలో లీనం చేస్తూ వెళ్తేనే పరతత్వం లభిస్తుంది అంటా రు.అందుకే స్థూలమైన పార్థి వతత్వాన్ని దానికంటే సూ క్ష్మమైన జలతత్వంలో విలీనం చేయాలి. అది నిమజ్జనంలో ఉన్న పరమార్థం.కనుక ఈ వ్ర తాన్ని మాత్రం మట్టి గణపతినే పూజించాలి. ఇంట్లో పూజించే విగ్రహం ఎప్పుడూ పెద్దదిగా ఉండరాదు. విగ్రహం పెరు గుతున్నకొద్దీశాంతిపెరుగుతుంది. గృహ పరిమితులను అను సరించి విగ్రహాలు ఉండాలి. గృహంలో పూజించే విగ్రహం ఎప్పుడూ వితస్తి ప్రమాణంలో ఉండాలని శాస్త్రం చెప్తున్నది. వితస్తి అంటే అరచేయి అంత పొడవు. ధాతువులకు అయి తే మరీ నియమం వితస్తి దా టరాదు.

# వినాయకునినామాలు,వాటి అర్థాలు

**-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య**

కామారెడ్డి ,సెప్టెంబర్ 13,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



వాతాపి గణపతి,గాలిని పానం చేయడం అని అర్థం. అంటే ప్రాణాయామాది సాధనల వల్ల వాయువుని నియంత్రించడం. అదేవాతాపిలక్షణం.వినాయకుడు మూలాధార అధిష్టాన దేవత. కుండలినీ జాగరణ అక్కడే ప్రారంభమౌతుంది. అటువంటియోగంలో ముఖ్యమైనది వాయునియంత్రణ. ఏనుగు నీటిని లోనికి, పైకి పీల్చినట్లుమూలాధారములోనికుండలినిపైకితీసుకువెళ్తేనే సిద్ధి. కనుక ప్రాణవాయువును నియంత్రించి ఆ ఊర్ధ్వ దిశలో పయనింపచేసే చైతన్యమే వా తాపి అలా యోగశక్తిగా ఉన్న గణపతినే వాతాపి గణపతి అంటారు.ఉచ్చిష్ట గణపతి, అక్షరములకుప్రభువుఓంకారం.గణపతి ఓంకారస్వరూపుడు. అక్షరములు అన్ని వెలువడేది నోటినుండే. నోటి నుండి వచ్చి న ది ఉచ్చిష్టశీ. కనక అక్షరపతే ఉచ్ఛిష్టగణపతి,మహాగణపతివరసిద్ధి వినాయకుడు, మహా అనేది పరబ్రహ్మ వాచకము. గణపతి సర్వదేవతాత్మకడు. 11చేతుల, 10చేతులు, 1తొండం తోవుంటాడు. ఆయాచేతులలో వివిధ దేవత సంకేతాలుగా, వా రివారిఆయుధాలనుధరిస్తాడు ఒకచేతిలో చక్రం-పద్మం--విష్ణులక్ష్మీ తత్వం.ఒక చేతిలో త్రిశూలం,పాశం,శివ పార్వతి తత్వం. చెఱుకువిల్లు, నల్లకలువ మన్మధుడు, రతీదేవితత్వం. వరికంకి, గద-భూదేవివరాహస్వామితత్వం. బీజాపూరం (దానిమ్మ పండు, ఏకదంతం పుష్టి, పుష్టి పతి తత్వం ఇక తొండం లో రత్న ఖచిత కలశం- మోక్షా నికి సంకేతం.లక్ష్మీ గణపతి, ఎవరి శక్తి వారికి ఐశ్వర్యం! అదే లక్ష్మీ అంటే. గాయకుడికి- పాడగలడమే శక్తి గణపతి యొక్కశక్తియేలక్ష్మీఅంటే.---విష్ణుపత్ని లక్ష్మి అని ఇక్కడ కాదు.నాట్య గణపతిఆనం దంగా ఉన్నప్పుడే నాట్యం చేస్తారు.ఆనంద గణపతే నాట్య గణపతి అన్నా తాండవ గణపతిఅన్నా కూడా. కాలం లయాత్మకశీ, ఊపిరీ లయాత్మకశీ అలా లయాత్మకంగా గమనం చేసే చైతన్యమేనాట్యగణపతి.హేరం బ గణపతి,శుభమైన శబ్ద స్వరూపుడు అంటే ఓంకార స్వరూపుడు.హే=దీనులు, రంభ=పాలించువాడుదీనులనుపాలించువాడు. వినాయకుడు విగతనాయకుడే వినా యకుడు అంటే ఆయనకు పై ఇక వేరే నాయకుడు లేరు. వినయమును ఇచ్చువాడు వినాయకుడు మూషిక వాహ నుడు,గుండె గుహలోని జీవుడనే ఎలుక, ప్రపంచం చుట్టూ తిరిగి, విషయవాంఛలన్నీ ఆ హృదయగృహాలోఅనుభవిస్తూ ఉంటాడు. ఆ జీవాత్మని అధిష్టించిన పరమాత్మ మూ షిక వాహనుడు.నోరుఅనే కలుగులో తిరిగే నాలుకే ఎలుక. దాన్ని అధిష్టించి వచ్చే అక్షరపతే గణపతి-మూషిక వాహనుడు.గణపతిమను షులు, ఇంద్రియములు, పంచప్రాణాలు. ఇలా ఏమి చూసినా గణములే. ఆ గణములన్నిటికీ పతియే - గణపతి.

# వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవ సభ నిర్వహణ

**-మతోన్మాద బిజెపి, ఆర్ఎస్ఎస్ తప్పుడు వాదనలను తిట్టు కొట్టండి**

**-నాటి కమ్యూనిస్టు పోరాట యోధుల స్ఫూర్తిని ప్రజలకు తెలియజేయండి**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**

కామారెడ్డి ,సెప్టెంబర్ 13, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



దేశ్‌ముఖ్‌లు, దొరలు, నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా సాగిన చారిత్రాత్మక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్యతో పాటు షేక్ బందగి, మగ్ధుం మోహినుద్దీన్ లాంటి యోధులు ప్రాణాలర్పించారని సీపీఎం జిల్లా కార్యదర్శి కే. చంద్రశేఖర్ తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఆధ్వర్యంలో నిర్వహించిన వారోత్సవ సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పోరాటంలో పాల్గొనని మతతత్వ పార్టీలు, హిందూ-ముస్లింల మధ్య జరిగిన ఘర్షణగా చరిత్రను వక్రీకరిస్తున్నాయని, సూర్యుడిపై ఉమ్మేస్తే ఎవరి ముఖాన పడుతుందో వారు గ్రహించాలని ఆయన హితవు పలికారు. భూమి, భుక్తి, విముక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసమే ఈ సాయుధ పోరాటం జరిగిందని స్పష్టం చేశారు. ప్రాణత్యాగాలుమా భూమిపై మాకు హక్కు ఉండాలని సాగిన ఈ పోరాటంలో 5,000 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రాణాలు వదిలారు. చారిత్రక ప్రాధాన్యం ప్రపంచ చరిత్రలోనే ఇదొక అతిపెద్ద సాయుధ రైతాంగ పోరాటంగా నిలిచింది. భూ పంపిణీ పోరాటానంతరం కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసి గ్రామ రాజ్యాలు ఏర్పాటు చేయడం జరిగింది. అమరవీరుల ఆశయాల సాధనలో భాగంగా రానున్న కాలంలో ప్రజా ఉద్యమాలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అమృతం సాక్షిగా తీర్మానించాము. నేటి యువత చరిత్రను క్షుణ్ణంగా అధ్యయనం చేసి నిజానిజాలు తెలుసుకోవాలని, చరిత్రను వక్రీకరించే నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు, నారాయణ ప్రవీణ్ మాసయ్య వార్డ్ మెంబర్ ఎల్లమ్మ రమణ శ్యామల సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటిస్తూ వినాయక ఉత్సవాలు నిర్వహించాలి

**-నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలి: ఎస్సై టి.వి.ఆర్. సూరి**



**మంగపేట, సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక):** వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ములుగు జిల్లా మంగపేట ఎస్సై టి.వి.ఆర్. సూరి సూచించారు. ఆదివారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాల ఏర్పాటు, ఉత్సవాల నిర్వహణకు నిర్వాహకులు పోలీస్‌శాఖ నుంచి ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా అనుమతి పొందాలని తెలిపారు. అలాగే ఇతర సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని నిబంధనల ప్రకారం ఉత్సవాలను నిర్వహించుకోవాలని సూచించారు.విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు నిర్వాహకులు పోలీసులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. మండపాల వద్ద విద్యుత్ భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. నిమజ్జనం సమయంలో అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై సూచించారు. డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అల్లర్లు, గందరగోళానికి దారితీసే చర్యలకు పాల్పడకుండా ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలని కోరారు. మద్యం సేవించి ఊరేగింపుల్లో పాల్గొనడం, ఇతరులకు ఇబ్బంది కలిగించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.వినాయక ఉత్సవాలను సోదరభావంతో, ప్రశాంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీస్‌శాఖకు సహకరించాలని ఎస్సై టి.వి.ఆర్. సూరి కోరారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ నిబంధనలు పాటిస్తే ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించుకోవచ్చని ఆయన తెలిపారు.

# డా: బీ.ఆర్ అంబేద్కర్ మహనీయుని జీవితాన్ని ఆశయాలను ఆదర్శంగా తెలుసుకోవాలి



**జగిత్యాల, సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక):** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు సేవలను స్మరించుకుంటూ జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు డిక్కి జిల్లా కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా ప్రధాన కార్యదర్శి గిద్దె శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు భారత రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఆయన ఆశయాలని ఆలోచనలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతూ దేశానికి అంబేద్కర్ అందించిన సేవలు సమానత్వం సామాజిక న్యాయం సామాజిక సంస్కరణల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. కుల మత రాజకీయాలకు అతీతంగా కొనసాగుతున్న అంబేద్కర్ స్మరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీమ్సెఫ్ సౌత్ ఇండియా ఇంచార్జీ సుధీర్ నాగ్ కంటే అంజయ్య అధ్యక్షుడు చిత్తారి ప్రభాకర్, దోసల్ల కమలాకర్, కనులే లక్ష్మణ్, రాకేష్, బొల్లం ప్రభాకర్, మద్దెల రాజశేఖర్, గిద్దె శంకరయ్య, సంకే మహేష్, అనంతుల కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# రైలాపూర్‌లో ఘనంగా ఉచిత వైద్య శిబిరం

**-పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం: రామన్నగారి రాఘవేంద్ర గౌడ్**



**మేడ్చల్ 13 తెలంగాణ పత్రిక** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్ సర్కిల్, డివిజన్ 297 రైలాపూర్ గ్రామంలో 'స్టేట్ కాజ్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామన్నగారి రాఘవేంద్ర గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామన్నగారి రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో 'స్టేట్ కాజ్' సంస్థ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం యువత, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఆర్ఆర్ ఫౌండేషన్ తరఫున కూడా ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుంటామని, భవిష్యత్తులో ఆరోగ్యం, విద్యకు సంబంధించిన మరిన్ని సేవా కార్యక్రమాలకు పూర్తి మద్దతు అందిస్తామని తెలిపారు. వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యులు స్థానిక ప్రజలకు జనరల్ హెల్త్ చెకప్‌తో పాటు బీపీ, షుగర్ తదితర పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. కార్యక్రమంలో 'స్టేట్ కాజ్' సంస్థ ప్రతినిధులు, ఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు వెంకటరమణారెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, వినయ్ వెల్లూరి, ప్రమోద్ కుమార్, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైలాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం





**-పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం రామన్నగారి రాఘవేంద్ర గౌడ్**

**మేడ్చల్, సెప్టెంబర్13(తెలంగాణ పత్రిక:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడ్చల్ సర్కిల్ డివిజన్--297 రైలాపూర్ గ్రామంలో 'స్టేట్ కాజ్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామన్నగారి రాఘవేంద్ర గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామన్నగారి రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో స్టేట్ కాజ్ సంస్థ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం యువత, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఆర్ఆర్ ఫౌండేషన్ తరఫున ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుంటామని, భవిష్యత్తులో ఆరోగ్య, విద్యా రంగాల్లో నిర్వహించే మరిన్ని సేవా కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యులు స్థానికులకు జనరల్ హెల్త్ చెకప్‌తో పాటు బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో గ్రామస్థులు శిబిరానికి హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. కార్యక్రమంలో స్టేట్ కాజ్ ప్రతినిధులు, ఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు వెంకటరమణారెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, వినయ్, వెల్లూరి ప్రమోద్ కుమార్, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పద్మ చక్ర అవార్డు అందుకున్న ఎల్లాల సరిత గోపాల్ రెడ్డిని అభినందించిను

**– జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**జగిత్యాల, సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక):** జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామానికి చెందిన యేల్లాల సరిత గోపాల్ రెడ్డి గార్ల శ్రీ లలిత ఆల్టర్నేటివ్ థెరపీ సెంటర్ ద్వారా ప్రజలకు శారీరక మానసిక మందులు లేని వైద్య విధానాన్ని అనుసరిస్తూ వారు చేస్తున్న సామాజిక సేవలకు గాను గుర్తింపుగా హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో మాజీ మంత్రి బాబు మోహన్ మాజీ మంత్రి వేణుగోపాల చారి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం గార్ల చేతుల మీదుగా పద్మ చక్ర అవార్డును అందుకున్న సందర్భంగా ఎల్లాల సరిత గోపాల్ రెడ్డిని వారి స్వగృహం అంతర్గాం గ్రామంలో కలిసి శాలువాతో ఎమ్మెల్యే డాక్టర్ డాక్టర్ సంజయ్ కుమార్ అభినందించారు. ఎమ్మెల్యే వెంట గ్రామ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు ఉన్నారు.

# సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో గ్రాండ్ పేరెంట్స్ "డే" కార్యక్రమాలు



**జగిత్యాల సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక):** తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కౌన్సిలింగ్ కార్యక్రమంలో జరిగిన పలువురు గ్రాండ్ పేరెంట్స్ ను వారి సంఘ ప్రతినిధులు వారి మనుమలు మనుమరాళ్లు పట్టు శాలువాలు కానుకలతో ఘనంగా సన్మానించారు. ఆనంతరం సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ గ్రాండ్ పేరెంట్స్ మమకారానికి మార్గదర్శకులన్నారు. ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోయిన ప్రస్తుత కాలంలో తాతయ్య తాతమ్మ నానమ్మ అమ్మమ్మలతో మనుమలు మనుమరాళ్ళ అనుబంధాలు క్రమంగా తగ్గుతున్నాయని పాత తరం సాంప్రదాయాలు నైతిక విలువలు సంస్కృతి పిల్లల సమక్షంలో చర్చించాలన్నారు. ఈ కార్యక్రమం లో టాస్క రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సి హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షుడు బొల్లం విజయ్, ఎం.డి యాకుబ్, కే. సత్యనారాయణ, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, ధర్మపురి నియోజకవర్గం అధ్యక్షుడు కండ్ల గంగాధర్, కరుణ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలను ప్రోత్సహిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం




**మంగపేట, సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్, జన విజ్ఞాన వేదిక--ములుగు జిల్లా ఆధ్వర్యంలో కమలాపురం అంబేద్కర్ విగ్రహం సమీపంలో సోమవారం ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుంది. మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.దఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు రాకేష్ (8500995859), నరేష్ (9963035430), శ్రీనివాస్ సర్ (9441939243)ను సంప్రదించాలని తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక









# కేసీఆర్ గారిని దగ్గరి నుంచి చూడాలని నా కోరిక

## బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు!



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు గారి ఆధ్యాత్మిక ప్రవచనాలకు తెలుగు రాష్ట్రాల్లో విశేష ఆదరణ ఉంది. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడిన కొన్ని విశేషాలు మరియు అప్పట్లో జరిగిన ఒక ప్రత్యేక సంఘటనకు సంబంధించిన వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. భారతీయ సనాతన ధర్మాన్ని, మానవ విలువలను తన ప్రవచనాల ద్వారా సమాజానికి చాటుతున్న చాగంటి కోటేశ్వర రావు గారిని గతంలో నిర్వహించిన భాగవత సప్తాహ వేడుకల్లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఘనంగా సన్మరించారు. ఆ సందర్భంగా కేసీఆర్ దంపతులు ఆయనను సాదరంగా ఆహ్వానించి, పాదాలకు నమస్కరించి తమ గౌరవాన్ని చాటుకున్నారు. ఆ వేదికపై కేసీఆర్ గారు మాట్లాడుతూ చాగంటి వారిని మానవ జాతికి దొరికిన అపురూపమైన వ్యక్తిగా కొనియాడారు. భగవద్గీత, భాగవతం వంటి పవిత్ర గ్రంథాల సారాన్ని సామాన్యులకు కూడా అర్థమయ్యే రీతిలో అందించడంలో ఆయన చేస్తున్న కృషి ఎంతో గొప్పదని పలువురు ప్రశంసించారు. ఆధ్యాత్మికతను, సంస్కృతిని ప్రోత్సహిస్తూ ప్రముఖుల మధ్య ఉన్న పరస్పర గౌరవాన్ని చాటిచెప్పే ఈ జ్ఞాపకం ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటోంది.







Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143